TGTEL/25/A0827

# ప్రజా దివాస్

తెలుగు దినపత్రిక

prajadivvs57@gmail.com

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా.. ? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా ... ? అయితే రండి ... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9440060406

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టల్‌లు కావలెను...

సంపుటి : 3 సంచిక : 274 | ఆదివారం 27-09-2026 | ఎడిటర్: ఎస్ ఎన్ మౌనిక | పేజీలు : 8 వెల 3 /-

## 'సర్' నోటీసులు..




అత్యవసరమైతే తప్ప వ్యక్తిగత విచారణకు రానక్కర్లేదు: ఈసీ

- 'సర్' నోటీసులు అందుకున్న వారికి ఊరట
- అత్యవసరమైతే తప్ప వ్యక్తిగత విచారణకు రావాల్సిన అవసరం లేదు
- ఫారం-6 డిక్లరేషన్‌ను సుప్రీంకోర్టు సమర్థించిందని ఈసీ వెల్లడి
- 20 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో 'సర్' ప్రక్రియ పూర్తి
- పేర్లు లేని అర్హులు ఫారం-6తో దరఖాస్తు చేసుకోవచ్చు
- యువత, తొలిసారి ఓటర్ల నమోదుకు ప్రత్యేక డ్రైవ్

2లో

## వారిని కాదు.. ధైర్యముంటే నన్ను అడ్డుకోండి:



పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ భాజపాపై తీవ్ర విమర్శలు గుప్పించారు. సెరాంపుర్‌లో జరగాల్సిన తన ర్యాలీకి వెళ్లకుండా తమ వర్గం నేతలను భాజపా గూండాలు అడ్డుకున్నారని ఆరోపించారు. కొందరిని గృహ నిర్బంధం చేశారని..మరికొందరిని దారిలో అడ్డుకొని, వాహనాలు ధ్వంసం చేశారని పేర్కొన్నారు.

2లో

## సైబర్ ముప్పులపై అప్రమత్తత అవసరం:

సైబరాబాద్ పోలీస్ కమిషనర్



2లో

## మద్యం షాపులకు అక్టోబరు 5న డ్రా: మంత్రి కొల్లు రవీంద్ర



మిగతాది 2లో

విశాఖపట్నం: ఆధార్ కార్డు ఉంటే చాలు.. ఎవరైనా మద్యం షాపు లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. శనివారం విశాఖలో ఆయన మీడియాతో మాట్లాడారు. అక్టోబరు 5న డ్రా తీసి దుకాణాలు కేటాయిస్తామన్నారు.

## మన్మోహన్‌సింగ్ జీవితం జెన్‌జీ సహా..

### అన్ని తరాలకు స్ఫూర్తి: సీఎం రేవంత్

- మన్మోహన్ సింగ్ జీవితం అన్ని తరాలకు స్ఫూర్తి అన్న రేవంత్
- మౌనంగా అద్భుత పాలన అందించారని వ్యాఖ్య
- మన్మోహన్‌కు భారతరత్న ఇవ్వాలని ప్రధాని మోదీకి విజ్ఞప్తి
- పీవీ--మన్మోహన్ ఆలోచనలతో సరళీకృత ఆర్థిక విధానాలు
- వారి నిర్ణయాలతో దేశం పటిష్టమైందని వ్యాఖ్య
- మన్మోహన్ విగ్రహాన్ని ఆవిష్కరించిన సీఎం రేవంత్



హైదరాబాద్: మౌనమే భాషగా మార్చుకొని అద్భుతమైన పరిపాలన అందించిన గొప్ప రాజనీతిజ్ఞుడు డాక్టర్ మన్మోహన్ సింగ్ అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ విప్రో సర్కిల్‌లో ఏర్పాటు చేసిన మన్మోహన్ విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు."దేశం రాజకీయ సంక్షోభంలో ఉన్నప్పుడు మన్మోహన్‌సింగ్ పగ్గాలు చేపట్టారు. భూగరిష్ఠ పరిమితి చట్టాలు చేయడంలో ఆనాడు భూమి ఉన్నవాళ్లే కీలకపాత్ర పోషించారు. ఆ లోపాన్ని సరిదిద్దేలా మన్మోహన్ సింగ్ ప్రభుత్వం భూ సేకరణ చట్టాన్ని చేసింది. ప్రభుత్వం భూ సేకరణ చేస్తే నిర్వాసితుల ఆమోదం తప్పనిసరి చేశారు. అలాంటి గొప్ప నేతకు భారతరత్న ఇవ్వకపోవడం శోచనీయం. మన్మోహన్‌సింగ్‌కు భారతరత్న ఇచ్చేందుకు కేంద్రానికి ఉన్న అభ్యంతరం ఏమిటి? పార్టీలకు అతీతంగా మేధావులను గౌరవిస్తేనే.. మనకు విజ్ఞత ఉన్నట్టు. మన్మోహన్‌కు భారతరత్న ఇవ్వాలని ప్రధాని మోదీకి విజ్ఞప్తి చేస్తున్నా. ఆయన జీవితం జెన్‌జీ సహా అన్ని తరాలకు ఒక స్ఫూర్తి. మన్మోహన్ సింగ్, పీవీ నర్సింహారావు ఆలోచనల ఫలితమే.. సరళీకృత ఆర్థిక విధానం. ఆనాడు ఇద్దరూ కలిసి తీసుకున్న నిర్ణయాలే ఇవాళ దేశాన్ని పటిష్ఠంగా నిలబెట్టాయి. వారిద్దరి నిర్ణయాల వల్లే ఇలాంటి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లు ఏర్పడ్డాయి" అని సీఎం అన్నారు.

## కులమతాలకు అతీతంగా ఇందిరమ్మ పాలన:



- కులమతాలకు అతీతంగా ఇందిరమ్మ పాలన
- జనగామలో పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ
- దసరా నాటికి 2.18 లక్షల ఇళ్లు పూర్తి
- బీఆర్ఎస్ పాలనలో కొద్దిమందికే ఇళ్లు ఇచ్చారని ఆరోపణ
- పేదల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని వెల్లడి

2లో

## పాలిచ్చే బర్రెను పక్కకు పెట్టి.. దున్నపోతును తెచ్చుకున్నారు:



2లో

- కేసీఆర్‌కు ఆదరణ తగ్గలేదన్న కేటీఆర్
- ప్రజల గుండెల్లో కేసీఆర్ ఉన్నారని వ్యాఖ్య
- ప్రతి మహిళ కేసీఆర్‌ను తలచుకుంటోందని వెల్లడి
- బీఆర్ఎస్ హయాంలో రైతుబంధు సమయానికి వచ్చేదని వ్యాఖ్య

## గోదావరి లంకల్లో చిక్కుకున్న 200 మంది వ్యవసాయ కూలీలు

### గోదావరికి వరద తాకిడి ఒక్కసారిగా పెరిగింది.



గోదావరికి వరద తాకిడి ఒక్కసారిగా పెరిగింది. దీంతో కూలీ పనుల కోసం గోదావరి మధ్యలోని లంకల్లోకి వెళ్లిన 200 మంది వ్యవసాయ కూలీలు చిక్కుకున్నారు. సమాచారం అందుకున్న అధికారులు వెంటనే అప్రమత్తమై వారందరినీ సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. ఈ ఘటన శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని మొగళ్లపల్లి, జీపీపల్లి, వీరాపురం, లింగాపురం, గొంపల్లి, కొత్తపల్లి తదితర గ్రామాలకు చెందిన రైతులకు ఆయా గ్రామాల సమీపంలోని గోదావరి లంకల్లో వ్యవసాయ భూములున్నాయి. వాటిల్లో మిర్చి పంటలు సాగు చేస్తున్నారు.

ఈ క్రమంలో సాగు పనులు చేపట్టిన మొగళ్లపల్లికి చెందిన రైతులు మిర్చి నాటే పనుల కోసం గ్రామానికి చెందిన సుమారు 200 మంది కూలీలను ఉదయం తీసుకెళ్లారు. అయితే గత రెండు రోజుల నుంచి గోదావరికి స్వల్పంగా పెరుగుతున్న వరద శనివారం ఉదయం నుంచి భారీగా పెరగడంతో కూలీలు లంకల్లోకి వెళ్లిన తర్వాత వారు వెళ్లిన దారి మధ్యలో సుమారు కి.మీ పొడవున ఉన్న గోదావరి పాయలోకి ఒక్కసారిగా వరద నీరు ముంచెత్తింది.

## నవంబర్ రెండోవారంలో కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ

### - మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

- 2027 వర్షాకాలానికి ముందే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల పనులు పూర్తి
- అక్టోబర్ 5న సీడబ్ల్యూసీ సాంకేతిక పర్యవేక్షణ కమిటీ ముందుకు డిజైన్లు
- భద్రత, నాణ్యత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు
- జాతీయ సాంకేతిక సంస్థల సూచనల మేరకే పనులు



2లో

కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల సమగ్ర పునరుద్ధరణ పనులను నవంబర్ రెండోవారంలో ప్రారంభించి, 2027 వర్షాకాలానికి ముందే పూర్తి చేస్తామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటించారు.

## ఖైరతాబాద్ ఉప ఎన్నికలో పోటీ చేస్తాం: కవిత



హైదరాబాద్: రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేవలం మాటల ప్రభుత్వమేనని.. చేతలు శూన్యమని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే కేటీఆర్ ఫామ్‌హౌస్ పేరిట డ్రామాలు అడుతున్నారని మండిపడ్డారు. అంతా లోపాయికారీ ఒప్పందాలేనని.. ఫామ్‌హౌస్‌లపై చర్యలు ఉండవని ఎద్దేవా చేశారు. వచ్చే ఖైరతాబాద్ ఉప ఎన్నికలో తెలంగాణ రక్షణ సేన పోటీ చేస్తుందని కవిత ప్రకటించారు.

## ఇదే నా చివరి ప్రపంచకప్.. సర్వశక్తులూ ధారపోస్తా: కోహ్లీ



2లో

టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ కీలక వ్యాఖ్యలు చేశాడు. వచ్చే ఏడాది జరగబోయే వన్డే ప్రపంచ కప్.. దేశం తరఫున తాను ఆడే చివరి మెగా టోర్నీ అని స్పష్టం చేశాడు. ఆ ట్రోఫీని కైవసం చేసుకునేందుకు మైదానంలో తన సర్వశక్తులూ ధారపోస్తానని తెలిపాడు.

# సంపాదకీయం

## భారత్‌కు వీటో హక్కు లభించేనా?

విదేశీ వ్యవహారాలలో మొదటి నుంచీ గాంధీజీ ఉపదేశించిన అహింస, శాంతి, సహకారం వంటి విలువల మార్గంలో పయనించే భారత్‌కు అంతర్జాతీయంగా ఎనలేని పలుకుబడి, ప్రతిష్ఠ ఉన్నాయి. విస్తృత ప్రపంచం పట్ల అనుకూల వైఖరితో వ్యవహరించడం, జాతీయ సార్వభౌమత్వాల ప్రాదేశిక సమగ్రతపై రాజీ లేని వైఖరి అవలంబించడం మన విదేశాంగ విధాన మౌలిక స్వభావం. దేశాన్ని పాలించేది ఎవరైనా, అధికారంలో ఉన్నది ఏ పార్టీ అయినా మన విదేశాంగ విధానాన్ని ఎప్పటికప్పుడు బలోపేతం చేయడం గర్వకారణం.

ఇటీవల న్యూఢిల్లీ వేదికగా భారత్ ఆతిథ్యం ఇచ్చిన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో చైనా మొట్టమొదటిసారిగా భారత్‌కు అనుకూలంగా మాట్లాడి పాకిస్థాన్‌కు ఝలక్ ఇచ్చింది. కశ్మీర్‌లోని పహల్గావ్‌లో అమాయకులైన యాత్రికులపై పాకిస్థాన్ ముష్కరులు దాడిచేసి అమానుషంగా వారిని కాల్చి చంపిన ఉగ్రవాద చర్యను చైనా ఖండించడం భారత్ సాధించిన పాక్షిక దౌత్య విజయంగా చెప్పాలి. అంతేకాదు, బ్రిక్స్ న్యూఢిల్లీ సదస్సులో పాల్గొన్న ఇరాన్ తనపై యుద్ధం చేస్తున్న అమెరికా ప్రస్తావన తీసుకురాకుండా బ్రిక్స్ అజెండాకు పరిమితం కావడం కూడా భారత్ అవలంబించిన దౌత్యనీతిలో భాగమేనని చెప్పాలి.

ఆధునిక యుగ ప్రపంచ చరిత్రలో భారత జాతీయోద్యమానికి ఎంతో ప్రత్యేకత ఉంది. బ్రిటిష వలస పాలకుల అణచివేత, హింస, దోపిడీలకు వ్యతిరేకంగా అహింసా మార్గంలో భారతీయులు చేసిన పోరాటం అంతర్జాతీయ సమాజానికి గొప్ప స్ఫూర్తినిచ్చింది స్వాతంత్ర్యం లభించిన తర్వాత మనం ఏర్పాటు చేసుకున్న సుదృఢమైన రాజ్యాంగం, దాని ద్వారా దేశ పౌరులకు సంక్రమించిన ప్రాథమిక హక్కులు, రాజ్యాంగబద్ధంగా పాలన చేసే ప్రజా ప్రభుత్వాల ఏర్పాటు.. తదితర ప్రజాస్వామ్య పరిణామాలన్నీ ప్రపంచాన్ని విస్తుపోయేలా చేశాయి. ముఖ్యంగా ప్రపంచ దేశాలు రెండుగా చీలి అటు అమెరికా, ఇటు రష్యాల శిబిరాల పక్కన చేరిన సందర్భంలో భారత్ తటస్థ వైఖరి అవలంబించి అలీనోద్యమానికి అంకురార్పణ చేసింది. నాటి పండిట్ నెహ్రూ నుంచి నేటి నరేంద్ర మోదీ వరకు మన విదేశాంగ విధానం మౌలికంగా ఎటువంటి మార్పు లేకుండా కొనసాగుతూ వస్తోంది. ఈ విశిష్టతే అంతర్జాతీయ సమాజంలో భారత్‌కు ఒక ప్రత్యేక ప్రాధాన్యాన్ని సమకూర్చుతోంది.

బ్రిక్స్ న్యూఢిల్లీ సదస్సులో సాధించిన పాక్షిక విజయంతోనే భారత్ సంతృప్తి చెందకూడదు. దౌత్యపరంగా ఇంకా అనేక సవాళ్లు దేశం ముందున్నాయి. పొరుగు పాకిస్థాన్ ఇంకా పక్కలో బల్లెంగానే ఉంది. అంతర్జాతీయ వాణిజ్యంలో వెనుకబడే ఉన్నాము. ఇవన్నీ దేశ సత్వర అభివృద్ధికి అవరోధమవుతున్నాయి. ముఖ్యంగా 1991లో పీవీ నరసింహారావు ప్రభుత్వం ఆనాటి దేశ ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దే క్రమంలో జాతి ప్రయోజనాలకు దీర్ఘకాలంలో జరిగే నష్టాలను బేరీజు వేసుకోకుండా ప్రపంచీకరణ విధానాలను అనుసరించింది. అందులో భాగంగా చేసుకున్న అనేక అంతర్జాతీయ ఒప్పందాలు నేడు భారత్‌కు ప్రతికూలంగా పరిణమించాయి. ఎగుమతులు దిగుమతుల రంగంలో మన సొంత ఉత్పత్తిని పణంగా పెట్టి రాయితీలతో దిగుమతులు అనుమతించాము. దీనివల్ల వ్యవసాయంతో సహా పలు రంగాలు దెబ్బతిన్నాయి. దేశ జనాభాలో సగానికి పైగా ఆధారపడిన మన వ్యవసాయ రంగం విదేశీ సబ్సిడీ ఉత్పత్తుల పోటీని తట్టుకోలేకపోయింది. దేశీయ మార్కెట్లలో తమ ఉత్పత్తులకు సరైన మద్దతు ధర లభించక వ్యవసాయదారులు నష్టాల ఊబిలో కూరుకొని పోతున్నారు. మన రైతాంగానికి రక్షణ కల్పించేందుకు అమెరికాతో సహా వివిధ దేశాలతో కుదుర్చుకున్న వ్యవసాయ, వాణిజ్య ఒప్పందాలను ఇప్పటికైనా సమీక్షించాల్సిన అవసరం ఉంది. ఇందుకు దౌత్యపరమైన సంప్రదింపులే శరణ్యం. అలాగే తయారీ రంగంలో భారత్ అవకాశాలు కోల్పోయింది. ప్రపంచీకరణ వల్ల చైనా తన తయారీ రంగాన్ని ప్రపంచంలోనే అత్యున్నత స్థాయికి చేర్చి 'వరల్డ్ ఫ్యాక్టరీ'గా చేసుకోగలిగింది. పాక్షిక నైపుణ్యాలు కలిగిన కార్మికులకు ఉపాధి కల్పించగలిగే మన తయారీ రంగం దెబ్బ తినడంతో దేశంలో ఉపాధి లేమి ఏర్పడి ఆర్థిక అంతరాలు పెరిగిపోయాయి. ఆర్థిక వ్యవస్థల ప్రపంచీకరణతో ప్రపంచవ్యాప్తంగా అవకాశాలు రావడంతో వాటిని వెతుక్కుంటూ మన యువ విద్యార్థులు తరలిపోయారు. అంటే దేశీయ వనరులతో చదువుకున్న విద్యావంతుల ప్రతిభ ఇతర దేశాలకు ఉపయోగపడింది! మన విద్యావంతుల ప్రతిభను ఉపయోగించుకొని ఇక్కడే గ్లోబల్ బ్రాండ్లను సృష్టించే అవకాశాన్ని భారత్ కోల్పోయింది.

మరోవైపు బహుళ జాతి సంస్థలు సువిశాల భారతీయ విపణిలో ప్రవేశించడం వల్ల మన సంప్రదాయ కుటీర పరిశ్రమలు, చేనేత కార్మికులు, చిన్న వ్యాపారులు తీవ్రంగా నష్టపోయారు. చిన్న తరహా పరిశ్రమలు చాలా వరకు మూతపడ్డాయి. విద్య, వైద్య రంగాల ప్రైవేటీకరణతో పేద మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం దూరమయ్యాయి. ఆర్థికాభివృద్ధి, సాంకేతిక పురోగతి సాధించినప్పటికీ స్వయం తప్పిదాల వల్ల భారత్ కొన్ని రంగాలలో వెనుకబడి ఉంది. ఈ అంశాలను ప్రధాని మోదీ, విదేశాంగ మంత్రి జైశంకర్ పదే పదే ప్రస్తావిస్తున్నారు. ఈ అనివార్య ప్రస్తావనలను నాటి పీవీ నరసింహారావు, ఆ తర్వాత డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రభుత్వాల వాణిజ్య విధానాలను విమర్శించడంగా చూడడం సబబు కాదు. వర్తమాన ప్రపంచ వాస్తవిక పరిస్థితులకు అనుగుణంగా వాటిని విశ్లేషించాల్సిన అవసరం ఉంది.

ప్రపంచీకరణ కొన్ని దేశాలకు వరంగా, మరికొన్ని దేశాలకు శాపంగా మారిన మాట నిజం. ప్రపంచీకరణ పేరుతో ప్రపంచ వాణిజ్య సంస్థతో భారత్ కుదుర్చుకున్న కొన్ని ఒప్పందాలు నేటికీ మన ఆర్థిక వ్యవస్థ పురోగతికి గుదిబండలుగా ఉన్నాయి. ఈ దృష్ట్యా, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో 40 శాతం వాటా ఉన్న బ్రిక్స్ దేశాల నడుమ దృఢమైన ఆర్థిక, వ్యాపార, వాణిజ్య సంబంధాలు వర్ధిల్లితే మన దేశానికి చాలా మేలు జరుగుతుంది. ముఖ్యంగా బ్రిక్స్ భాగస్వామ్య దేశాలైన రష్యా, చైనాలతో పటిష్ఠ వాణిజ్య బంధాలను ఏర్పరచుకుంటే అమెరికా ఏకపక్షంగా విధిస్తున్న సుంకాల బెడదను తప్పించుకోవచ్చు. అయితే ఇదంత సులభమేమీ కాదు. ముఖ్యంగా భారత్ పట్ల చైనా నిలకడలేని వైఖరి ప్రదర్శిస్తోంది. భారత్ ఆర్థికంగా బలోపేతం కావడం చైనాకు ఇష్టం లేదన్నది బహిరంగ రహస్యమే. ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం లభించకుండా వీటో హక్కు గల చైనా ఎప్పటినుంచో అడ్డుకుంటోంది. భద్రతా మండలిలో సంస్కరణలు అత్యవసరమన్న భారత్ వాదనకు చైనా ఏ మాత్రం మద్దతు ఇవ్వడం లేదు. అంతర్జాతీయ వ్యవస్థను సమానత్వం వైపు నడిపించాలని బ్రిక్స్ సదస్సులో చైనా అధ్యక్షుడు షి జిన్‌పింగ్ పిలుపునిచ్చారు! ఇది, భారత్‌కు వ్యతిరేకంగా చైనా అనుసరిస్తున్న ద్వంద్వ నీతికి నిదర్శనం.

193 దేశాలకు సభ్యత్వమున్న వ్యవస్థగా ఐక్యరాజ్యసమితి ఉన్నప్పటికీ దానికి అనుబంధంగా ఉన్న భద్రతామండలిలో కేవలం ఐదు దేశాలకు మాత్రమే వీటో హక్కుతో కూడిన శాశ్వత సభ్యత్వం ఉంది. దీంతో భద్రతా మండలిలో ముఖ్యంగా ఆ రెండు దేశాల పెత్తనం నడుస్తోంది. ఆశ్చర్యం ఏమిటంటే, ఆఫ్రికా, లాటిన్ అమెరికా ఖండాల నుంచి ఒక్క దేశానికి కూడా భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం లేదు. ఈ ఖండాల దేశాలకూ మండలిలో సముచిత రీతిలో ప్రాతినిధ్యం ఉండాలని భారత్ సహా పలు దేశాలు పదేపదే చేస్తున్న విజ్ఞప్తులు కంఠశోషగానే మిగిలిపోతున్నాయి. భద్రతామండలిలో ఎక్కువ దేశాలకు శాశ్వత ప్రాతినిధ్యం కల్పిస్తే నిర్ణయాలు తీసుకోవడంలో తీవ్ర జాప్యం జరుగుతుందనే సాకుతో అటువంటి ప్రతిపాదనలను బుట్ట దాఖలు చేస్తున్నారు. ముఖ్యంగా ఏకపక్ష సుంకాల విధింపునకు ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనలను తోసిరాజని సొంత నిర్ణయాలను కొన్ని దేశాలు అమలు చేస్తున్నాయని అమెరికా పేరును నేరుగా ప్రస్తావించకుండానే ప్రధాని మోదీ బ్రిక్స్ సదస్సులో తప్పు పట్టడం గమనార్హం. ఐక్యరాజ్యసమితిలో ప్రతి ఒక్కరికి సమాన భాగస్వామ్యం ఉండాలి. భద్రతా మండలి విస్తరణ వాయిదా పడకూడదని మోదీ విస్పష్టంగా చెప్పారు. భారత్ ప్రతిపాదనలను అమలు పరచడానికి 10 సూత్రాలతో ఒక మార్గదర్శక ప్రణాళికను వచ్చే బ్రిక్స్ సమావేశాల నాటికి ఉమ్మడిగా రూపొందించాలని కూడా ఆయన దిశానిర్దేశం చేశారు. బ్రిక్స్ వేదికపై భారత ప్రధానమంత్రి ఇంత స్పష్టంగా అభివృద్ధి చెందుతున్న దేశాల హక్కులు, ప్రయోజనాల గురించి మాట్లాడటం

# సైబర్ ముప్పులపై అప్రమత్తత అవసరం:

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి ఆధునిక సాంకేతికతలతో పాటు పెరుగుతున్న సైబర్ ముప్పులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఎం.రమేశ్ అన్నారు. 'ఐసాకా హైదరాబాద్ చాప్టర్' 26వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన 'ఫ్యూజన్-2026' వార్షిక సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్, డేటా రక్షణ, సైబర్ సెక్యూరిటీ, రిస్క్ తదితర అంశాలపై చర్చించారు. డేటా రక్షణ, సైబర్ రిస్క్, డిజిటల్ మోసాల నివారణకు సంస్థలు, నిపుణులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. డీప్‌ఫేక్ వీడియోలు, ఓటీపీ ఆధారిత లావాదేవీల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసాకా హైదరాబాద్ చాప్టర్ అధ్యక్షుడు సుజయ్ గంకిడి, ఉపాధ్యక్షుడు రాజ్ పవార్, సైబర్ సెక్యూరిటీ, ఆడిట్, రిస్క్ రంగాలకు చెందిన నిపుణులు, పరిశ్రమ ప్రతినిధులు, సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు.

# నవంబర్ రెండో వారంలో కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ

మొదటిపేజీ తరువాయి

మూడు బ్యారేజీల భద్రతను పటిష్టం చేయడంతోపాటు వాటి నిర్వహణ సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో పునరుద్ధరించేందుకు అవసరమైన డిజైన్లను రాష్ట్ర ప్రభుత్వం ఖరారు చేసిందని తెలిపారు. హైదరాబాద్ బేగంపేట లోకి కుందన్ బాగ్ లో ఉన్న తన అధికారిక క్యాంపు కార్యాలయంలో శనివారం నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు, ఇంజినీర్లతో బ్యారేజీల పునరుద్ధరణ ప్రతిపాదనలపై మంత్రి సమీక్ష నిర్వహించారు.

ప్రాజెక్టు డిజైనర్ రూపొందించిన పునరుద్ధరణ ప్రణాళికలో గ్రౌటింగ్ ద్వారా పునాదులను బలోపేతం చేయడం, స్టిల్లింగ్ బేసిన్లను పొడిగించడం, కొత్తగా కట్-ఆఫ్ వాల్స్ నిర్మించడం వంటి కీలక పనులు ఉన్నాయని మంత్రి తెలిపారు. వరద ప్రవాహ వేగాన్ని నియంత్రించే ఏర్పాట్లలో ఉన్న లోపాలను సరిచేయడంతోపాటు పునాదుల స్థిరత్వాన్ని పెంచడం, పునాదుల కింద నీటి చొరబాటును అరికట్టడం ఈ పనుల ప్రధాన ఉద్దేశమని వివరించారు. జాతీయ ఆనకట్టల భద్రతా సంస్థ (ఎన్‌డీఎస్‌ఏ)తోపాటు ఇతర నిపుణుల కమిటీలు వ్యక్తం చేసిన అభ్యంతరాలు, సూచనలను పరిగణనలోకి తీసుకొని పునరుద్ధరణ ప్రణాళికను రూపొందించినట్లు మంత్రి వెల్లడించారు. "బ్యారేజీల నిర్మాణ భద్రత, పునరుద్ధరణ పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదు. శాస్త్రీయ అధ్యయనాలు, జాతీయ స్థాయి సాంకేతిక సంస్థల సిఫార్సుల ఆధారంగానే ప్రతి పని జరుగుతుంది" అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రతిపాదిత డిజైన్లను పుణేలోని కేంద్ర జల, విద్యుత్ పరిశోధనా కేంద్రం (సీడబ్ల్యూపీఆర్ఎస్)లో కంప్యూటేషనల్ ఫ్లూయిడ్ డైనమిక్స్ నమూనాల ద్వారా పరీక్షిస్తున్నట్లు తెలిపారు. వివిధ స్థాయిల్లో వరద ప్రవాహం ఉన్నప్పుడు బ్యారేజీల వద్ద నీటి ప్రవాహ తీరు ఎలా ఉంటుందో, ప్రతిపాదించిన చర్యలు ఎంత సమర్థంగా పనిచేస్తాయో ఈ పరీక్షల ద్వారా నిర్ధారిస్తారని చెప్పారు. ఖరారు చేసిన డిజైన్లను అక్టోబర్ 5న న్యూఢిల్లీలో కేంద్ర జల సంఘం ఆధ్వర్యంలోని సాంకేతిక పర్యవేక్షణ కమిటీ ముందు ఉంచనున్నట్లు మంత్రి వెల్లడించారు.

కమిటీ నిపుణులు వాటిని పరిశీలించి అవసరమైన సూచనలు, సిఫార్సులు చేస్తారని తెలిపారు.

సాంకేతిక అనుమతులు వచ్చిన వెంటనే పనులు ప్రారంభించేందుకు అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లను ఏకకాలంలో పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పునరుద్ధరణ పనులకు సంబంధించిన సమగ్ర వ్యయ అంచనాలను నీటిపారుదల, ఆయకట్టు అభివృద్ధి శాఖ సిద్ధం చేస్తోందని చెప్పారు. ప్రభుత్వ అనుమతి కోసం అవసరమైన కాంట్రాక్టు విధానాన్ని కూడా ఖరారు చేస్తున్నట్లు తెలిపారు.డిజైన్లకు అనుమతి లభించిన వెంటనే టెండర్లను పిలిచి, పనులను అప్పగించేలా మొత్తం ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. పనుల అమలులో కఠినమైన నాణ్యతా ప్రమాణాలు, స్వతంత్ర పరీక్షలు, స్పష్టమైన కాలపరిమితులు ఉండాలని ఆదేశించారు. నిర్ణీత గడువులో పనులు పూర్తయ్యేలా ఉన్నతాధికారులు నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. తాత్కాలిక మరమ్మతులతో సరిపెట్టకుండా, సాంకేతికంగా పటిష్టమైన, దీర్ఘకాలం మన్నే విధానాలతో మూడు బ్యారేజీలను పునరుద్ధరించడమే ప్రభుత్వ లక్ష్యమని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. "పునరుద్ధరణ పనులు పూర్తయి, జాతీయ సాంకేతిక సంస్థల నుంచి అవసరమైన భద్రతా అనుమతులు వచ్చిన తర్వాతే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను తిరిగి నిర్వహణలోకి తీసుకొస్తాం" అని మంత్రి తేల్చిచెప్పారు.

డిజైన్ల పరిశీలన నుంచి టెండర్లు, పనుల అమలు, తుది భద్రతా ధ్రువీకరణ వరకు ప్రతి దశను పక్కాగా నమోదు చేయాలని ఆదేశించారు. ఎన్‌డీఎస్‌ఏ ఆదేశాలను పూర్తిస్థాయిలో పాటిస్తూ, ప్రతి దశను నిపుణుల పరిశీలనకు లోబడి నిర్వహించాలని అధికారులకు సూచించారు.

ఈ సమీక్షలో నీటిపారుదల, ఆయకట్టు అభివృద్ధి శాఖ ఉన్నతాధికారులు, కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ కార్యక్రమంతో సంబంధం ఉన్న ఇంజినీర్లు పాల్గొన్నారు.

# ఇదే నా చివరి ప్రపంచకప్.. సర్వశక్తులూ ధారపోస్తా: కోహ్లీ

మొదటిపేజీ తరువాయి

ఈ నెల 27 నుంచి వెస్టిండీస్‌తో ప్రారంభం కానున్న మూడు వన్డేల సిరీస్‌కు (×అ౦ఖు ఎం ఔవర్‌అఅ౦అవం) ముందు 'జియోస్టార్'తో కోహ్లీ మాట్లాడాడు. వచ్చే ఏడాది సౌతాఫ్రికా, జింబాబ్వే, నమీబియాలు సంయుక్తంగా వన్డే ప్రపంచకప్‌నకు ఆతిథ్యం ఇవ్వనున్నాయి.

మళ్లీ బ్యాట్లు పట్టిన రో-కో

"భారత్ తరఫున ఆడబోయే చివరి వరల్డ్‌కప్ ఇదే. టోర్నీని గెలవడమే నా ఏకైక లక్ష్యం. దాని కోసం ఎంత దూరమైనా వెళ్లేందుకు, మైదానంలో సర్వస్వం ధారపోసేందుకు సిద్ధంగా ఉన్నా" అని కోహ్లీ వెల్లడించాడు. వన్డే ప్రపంచకప్‌లో ఉండే ఇంటెన్సిటీ మరే ఇతర టోర్నమెంట్‌లోనూ ఉండదని చెప్పాడు. "ఇందులో దాదాపు 10 మ్యాచ్‌లను టీ20 స్థాయి తీవ్రతతో ఆడాల్సి ఉంటుంది. ఒక వన్డే మ్యాచ్ అనేది 2.5 టీ20లతో సమానం. పెద్ద టోర్నమెంట్ లేదా ప్రపంచకప్‌లో వరుసగా 10 మ్యాచ్‌లపాటు ఆ ఇంటెన్సిటీని కొనసాగించడం చాలా పెద్ద విషయం." అని తెలిపాడు.

అదే అసలైన సవాలు: రోహిత్ శర్మ

మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ మాట్లాడుతూ.. "నేను చేయాల్సిన పని పూర్తయిందనే ఆలోచన ఎప్పుడూ రాదు. ఆడుతున్నంత కాలం.. ఏదో ఒక లక్ష్యం కోసం ఎదురుచూస్తూనే ఉంటాం. ప్రస్తుతం ప్రపంచకప్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. ప్రపంచకప్ లేదా ఏదైనా ఐసీసీ టోర్నమెంట్ ఆడేటప్పుడు వేర్వేరు వేదికలపై.. వేర్వేరు ప్రత్యర్థులను ఎదుర్కొంటాం. కాబట్టి, అందుకు తగినట్లు విభిన్నంగా సిద్ధం కావాలి. కొత్తగా ఆలోచించాలి. అదే అసలైన సవాలు" అని పేర్కొన్నాడు. రాబోయే వన్డే వరల్డ్‌కప్ వరకు ఆడతారా? లేదా? అనే సందేహాలకు ఈ ఇద్దరు తమ వ్యాఖ్యలతో తాజాగా చెక్‌పెట్టినట్లయ్యింది.

## మద్యం షాపులకు అక్టోబరు 5న డ్రా: మంత్రి కొల్లు రవీంద్ర

మొదటిపేజీ తరువాయి

ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా.. డిస్టలరీల నుంచి మద్యం షాపు వరకు పూర్తి స్థాయిలో పర్యవేక్షణ ఉంటుందన్నారు. "ఎక్సైజ్ సురక్షా యాప్ ద్వారా మద్యం బాటిల్‌ను స్కాన్ చేసి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చు. కొందరు వ్యక్తులు కల్తీ మద్యం తయారు చేసి ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావాలని చూస్తే కఠిన చర్యలు తీసుకున్నాం. వైకాపా హయాంలో మద్యం పాలసీ పూర్తిగా అవినీతిమయం చేశారు. మద్యం రవాణాలో కూడా అక్రమాలకు పాల్పడి రూ.కోట్లు దోచుకున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 80శాతం కొత్త బ్రాండ్‌లు తీసుకొచ్చాం. ఆల్కహాల్ తక్కువగా ఉండే మద్యాన్ని ప్రమోట్ చేయాలని సీఎం సూచించారు. దానిపై ప్రత్యేక దృష్టి సారించాం" అని కొల్లు రవీంద్ర తెలిపారు.

# 'సర్' నోటీసులు..

## అత్యవసరమైతే తప్ప వ్యక్తిగత విచారణకు రానక్కర్లేదు: ఈసీ

మొదటిపేజీ తరువాయి

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ పై కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. సర్ నోటీసులు అందుకున్న ఓటర్లు.. అత్యవసరమైన సందర్భాల్లో తప్ప వ్యక్తిగత విచారణకు హాజరు కావాల్సిన అవసరం లేదని తెలిపింది. 'సర్' కోసం ఫారం-6కు జతచేసిన డిక్లరేషన్‌ను సుప్రీంకోర్టు సమర్థించిందని పేర్కొంది. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఎన్నికల కమిషనర్లు డా.సుఖ్‌బీర్ సింగ్ సంధూ, డా.వివేక్ జోషి నేడు దిల్లీలోని ఈసీ ప్రధాన కార్యాలయంలో భేటీ అయ్యారు. 'సర్'పై భిన్నాభిప్రాయాల అంశం తీవ్ర దుమారం రేపిన వేళ.. ఈ భేటీ కీలక ప్రాధాన్యం సంతరించుకుంది.

కేంద్ర క్యాబినెట్ కార్యదర్శికి ఎన్నికల కమిషనర్లు రాసిన లేఖ.. ఈసీ లేదా ఐటీ విభాగాల విధానపరమైన అంశానికి సంబంధించినది కాదని, ఈసీకి డిప్యుటేషన్‌పై వచ్చిన ఓ అధికారి పనితీరుకు సంబంధించిందని ఎన్నికల సంఘం (జుశ్రీవషిఅశీఅ జశీఎఎఱంంఱశీఅ) వివరించింది. సీఈసీ, ఎన్నికల కమిషనర్ల సమావేశం అనంతరం ఈమేరకు ఓ ప్రకటన విడుదల చేసింది.

"బిహార్, పశ్చిమ బెంగాల్ సహా 20 రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాల్లో 'సర్' ప్రక్రియ ఇప్పటికే పూర్తయింది. తమ పేర్లు నమోదు కాకుండా మిగిలిపోయిన వారు, యువకులు, మొదటిసారి ఓటు వేసేవారు.. నిరంతర అప్‌డేషన్ ప్రక్రియ ద్వారా ఓటు హక్కు కోసం సంబంధిత ఈఆర్‌వోకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ మేరకు ఏర్పాట్లు చేయాలని సీఈవోలకు ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ ఓటర్ల నమోదుకు ఎన్నికల అధికారులు తక్షణమే స్పెషల్ డ్రైవ్ ప్రారంభించనున్నారు.

దేశవ్యాప్తంగా 'సర్' నిర్వహణ సహా ఈ మధ్య కాలంలో ఈసీ అనేక నిర్ణయాలు తీసుకుంది. బిహార్ నుంచి మొదలు అన్ని రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో సర్ ప్రక్రియ కోసం గతేడాది జూన్ 24నాటి ఆదేశాలు ఎన్నికల కమిషన్ ఏకగ్రీవ ఆమోదంతోనే జారీ అయ్యాయి. దీన్ని సర్వోన్నత న్యాయస్థానం కూడా సమర్థించింది" అని ఈసీ తెలిపింది.

గోవాలో 97 మంది అర్హులకు తుది ఓటర్ల జాబితాలో చోటుదక్కకపోవడంపై స్పందిస్తూ.. "ఓటర్ల జాబితాలో పేరు లేని అర్హుల నుంచి దరఖాస్తులు సేకరణకు ఇంటింటికీ వెళ్లాలని సంబంధిత బూత్ స్థాయి అధికారులను గోవా సీఈవో ఆదేశించారు. ఆ 97 మంది ఓటర్లలో ఇప్పటికే 81 మంది 'ఫారం-6' నింపారు" అని వెల్లడించింది.

కార్యక్రమ వేదికకు వెళ్లే మార్గాన్ని సైతం తమ ఆధీనంలోకి తీసుకొని.. కార్యకర్తలపై బెదిరింపులకు పాల్పడుతున్నారని తెలిపారు. ఇంత జరగుతున్నా పోలీసులు తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. నిజంగా ధైర్యముంటే తమ నేతలను కాకుండా తనను అడ్డుకోవాలని దీదీ భాజపాకు సవాల్ విసిరారు.

'మా నేతలు కొందరిని గృహ నిర్బంధంలో ఉంచారు. ర్యాలీ జరిగే ప్రదేశానికి వెళ్లనివ్వడం లేదు. కోర్టు అనుమతితోనే ర్యాలా నిర్వహిస్తున్నాం. ఇది సజావుగా సాగేలా చూడడం పోలీసులు, అధికార యంత్రాంగం బాధ్యత. కానీ వారు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. ప్రజాస్వామ్యదేశమైన భారత్‌లో ఇటువంటి దాడులు జరగడం సిగ్గుచేటు. ర్యాలీకి వెళ్లకుండా చేయడానికి ఎన్ని అడ్డంకులు సృష్టించినా ఆగేదీ లేదు. సభకు వెళ్లి ప్రసంగిస్తాను. సాధ్యమైతే నన్ను ఆపండి' అని మమత పేర్కొన్నారు.

సీఈసీ వివాదం.. 30న 'ఇండియా కూటమి' నేతల భేటీ

కునాల్ ఘోష్ కారుపై గుడ్లు..రాళ్ల దాడి..

మమతా బెనర్జీ ర్యాలీకి వెళ్తున్న ఆమె వర్గం ఎమ్మెల్యే కునాల్ ఘోష్ ను కొందరు దుండగులు హూగ్లీ జిల్లాలో అడ్డుకున్నారు. నల్ల జెండాలు పట్టుకున్న కొందరు ఆయన కారుపై రాళ్లు, కోడిగుడ్లతో దాడి చేశారు. దీంతో ముందుకు వెళ్లడానికి అవకాశం లేక ఆయన వెనుదిరగాల్సి వచ్చింది. ఈ ఘటనలో కారు అద్దాలు పగిలిపోయినట్లు తెలుస్తోంది.

# కులమతాలకు అతీతంగా ఇందిరమ్మ పాలన:

మొదటిపేజీ తరువాయి

జనగామ: రాష్ట్రంలో కులమతాలకు అతీతంగా ఇందిరమ్మ పాలన సాగుతోందని తెలంగాణ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జనగామలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి.. అర్హులైన పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. దసరా నాటికి 2,18,000 ఇళ్లు పూర్తవుతాయన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కేవలం కొన్ని నియోజకవర్గాలకే ఇళ్లు ఇచ్చారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పేదల కోసం పని చేస్తుందని, గత ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాలను కూడా కొనసాగిస్తున్నామని శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు.

# పాలిచ్చే బర్రెను పక్కకు పెట్టి.. దున్నపోతును తెచ్చుకున్నారు:

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: పాలిచ్చే బర్రెను పక్కకు పెట్టి.. ప్రజలు తన్నే దున్నపోతును తెచ్చుకున్నారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వ్యాఖ్యానించారు. పని చేస్తున్న ప్రభుత్వం కాళ్లల్లో కట్టెలు పెట్టొద్దనే కేసీఆర్ బయటికి రావట్లేదని తెలిపారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మూడేళ్లు కేసీఆర్ బయటకు రాకపోయినా ఆదరణ తగ్గలేదన్నారు. ఆయన బయటకి కనిపించకపోయినా.. ప్రజల గుండెల్లో భద్రంగా ఉన్నారన్నారు. ప్రతి మహిళ, ప్రతి ఆడబిడ్డ ఇవాళ కేసీఆర్‌ను తలచుకుంటున్నారని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు సమయానికి రైతుబంధు పడేదని గుర్తు చేస్తూ.. ఈ ప్రభుత్వం ఇప్పటికే మూడుసార్లు రైతుభరోసా ఎగ్గొట్టిందన్నారు.

# గోదావరి లంకల్లో చిక్కుకున్న 200 మంది వ్యవసాయ కూలీలు



మొదటిపేజీ తరువాయి

దీంతో వ్యవసాయ పనుల్లో ఉన్న కూలీలు తీవ్ర ఆందోళనకు గురికాగా స్థానికులు అధికారులకు సమాచారం ఇచ్చారు. తహసీల్దార్ శ్రీనివాస్, సీఐ రాజువర్మ, ఎస్సైలు నర్సిరెడ్డి, కేశవ్ హుటాహుటిన వీరాపురం గోదావరి పాయ వద్దకు చేరుకుని స్థానికుల సహకారంతో సహాయక చర్యలు చేపట్టారు. తేగడ, గొమ్ముగూడెం, లింగాల, జెట్టిగూడెం తదితర ప్రాంతాల్లో ఉన్న జాలర్లను పడవలతో రావాలని సూచించారు. వాటి ద్వారా లంకల్లో చిక్కుకున్న వారందరినీ సురక్షితంగా ఒడ్డుకు తీసుకొచ్చారు. కూలీలందరూ క్షేమంగా ఒడ్డుకు చేరుకోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

# పది ఎకరాల భూదానం వేలాది ఆడబిడ్డల భవిష్యత్తుకు పునాది

**- వసంత నాగేశ్వరరావు దాతృత్వం నేటికీ వేలాది కుటుంబాలకు వెలుగునిస్తోంది ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

ప్రజాదివాస్

నందిగామ పట్టణంలోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో కూటమి నేతలు అధ్యాపక సిబ్బందితో కలిసి మాజీ హోం నీటిపారుదల శాఖ మంత్రివర్యులు శ్రీ వసంత నాగేశ్వరరావు చిత్రపటాన్ని ఆవిష్కరించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆయన సేవలను దాతృత్వాన్ని స్మరించుకున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ మనం ఆవిష్కరిస్తున్నది కేవలం ఒక మహనీయుని చిత్రపటాన్ని మాత్రమే కాదు నందిగామలో ఈ విద్యా దేవాలయం ఆవిర్భావానికి కారణమైన ఆయన దార్శనికతకు కృతజ్ఞతాభివందనం అని అన్నారు 1988లో అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు మహిళా విద్యాభివృద్ధికి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని ఉమ్మడి రాష్ట్రంలోని ఆంధ్ర రాయలసీమ తెలంగాణ ప్రాంతాల్లో ఒక్కొక్క ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేసి మహిళలకు సాంకేతిక విద్యను చేరువ చేయాలని సంకల్పించారని గుర్తుచేశారు ఉచితంగా స్థలం ఇచ్చే దాతలు ఉన్న ప్రాంతాల్లోనే ఈ కళాశాలలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన సమయంలో నందిగామ ఆడబిడ్డలు సాంకేతిక విద్యలో ముందుకు సాగాలనే మహోన్నత సంకల్పంతో వసంత నాగేశ్వరరావు ముందుకు రావడం నందిగామ ప్రజల అదృష్టమని పేర్కొన్నారు నందిగామ ప్రాంత మహిళల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విలువైన 10 ఎకరాల భూమిని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల కోసం ఉచితంగా దానం చేయడం ఆయన విశాల హృదయానికి నిదర్శనమని కొనియాడారు ఆనాడు ఆయన చేసిన నిస్వార్థ భూదానం కారణంగానే నందిగామలో ఈ విద్యా సంస్థ ఏర్పడి వేలాది మంది విద్యార్థినులకు సాంకేతిక విద్యను అందిస్తూ మహిళా సాధికారతకు కేంద్రంగా నిలిచిందని అన్నారు వసంత నాగేశ్వరరావు దాతృత్వం కేవలం పాలిటెక్నిక్ కళాశాలకే పరిమితం కాలేదని అదే ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ద్వారా నందిగామ పరిసర ప్రాంతాలకు చెందిన పేద మహిళలు కుట్టుపని తదితర వృత్తి నైపుణ్యాలను నేర్చుకుని



స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా బలోపేతం అవుతున్నారని ఎమ్మెల్యే తెలిపారు వసంత నాగేశ్వరరావు చేసిన పది ఎకరాల స్థలదానం కేవలం భూదానం కాదు వేలాది మంది ఆడబిడ్డల భవిష్యత్తుకు మీరు వేసిన గట్టి పునాది ఆనాడు మీరు చల్లిన విత్తనం నేడు మహావృక్షంగా మారి ఎందరో ఆడబిడ్డలకు విద్యా నీడను అందిస్తోంది ఇక్కడ చదువుకుని ఉద్యోగాలు సాధించిన అమ్మాయిలు తమ కుటుంబాలను నిలబెట్టుకోవడమే కాకుండా సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు నిజం చెప్పాలంటే మీరు ఇచ్చింది పది ఎకరాల భూమి కాదు వేలాది కుటుంబాల జీవితాలకు ఇచ్చిన ఉజ్వలమైన వెలుగు అని తంగిరాల సౌమ్య భావోద్వేగంగా అన్నారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కళాశాల అధ్యాపకులు సిబ్బంది విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం

**- వేములవాడ పట్టణంలో వీరనారి ఐలమ్మకు ఘన నివాళులు**

వేములవాడ / సెప్టెంబర్ 26 ప్రజాదివాస్




వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని వేములవాడ పట్టణ బీఆర్ఎస్ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్‌లో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పేదలు, అణగారిన వర్గాల హక్కుల కోసం చాకలి ఐలమ్మ ధైర్యంగా పోరాడిన వీరనారి అని కొనియాడారు. నాటి సామాజిక పరిస్థితుల్లో భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా ఆమె సాగించిన పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ఐలమ్మ చూపిన ధైర్యం, తెగువ, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఆమె ఆశయాలను కొనసాగిస్తూ సామాజిక న్యాయం, సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# డీఎంఎఫ్ నిధులతో నందిగామ నియోజకవర్గంలో రూ.4.78 కోట్ల రహదారి పనులకు పరిపాలనా అనుమతులు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

ప్రజాదివాస్

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కృషి గనుల రవాణాతో దెబ్బతిన్న రహదారులకు మహర్దశ నందిగామ పట్టణం కాకాని నగర్‌లోని తన కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ నందిగామ నియోజకవర్గ అభివృద్ధికి మరో కీలక ముందడుగు పడిందని తెలిపారు నందిగామ నియోజకవర్గంలోని గనుల కార్యకలాపాలు ఖనిజ రవాణా వాహనాల రాకపోకల కారణంగా దెబ్బతిన్న రహదారుల అభివృద్ధికి జిల్లా మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్ (ఐవీఖీ) నిధుల నుంచి మొత్తం రూ. 4.78 కోట్ల అంచనా వ్యయంతో రహదారి పనులకు పరిపాలనా అనుమతులు మంజూరైనట్లు తెలిపారు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్ మరియు జిల్లా మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ ప్రొసీడింగ్స్ నం. *157974/DMF/NTR/2026* సెప్టెంబర్ 2026 ద్వారా ఈ పనులకు పరిపాలనా అనుమతులు జారీ చేసినట్లు ఎమ్మెల్యే సౌమ్య




వెల్లడించారు అనుమతులు పొందిన ప్రధాన రహదారి పనుల్లో నందిగామ మండలం అంబారుపేట నుంచి కేతవీరునిపాడు వరకు దీ రోడ్డు మరియు రిటైనింగ్ వాల్ నిర్మాణం చందర్లపాడు మండలం చందర్లపాడు నుంచి గుడిమెట్ల వరకు ఓడీవీ రోడ్డు నిర్మాణం రూ. 1.20 కోట్లు కంచికచర్ల మండలంలో జూాణ =ఒదీ రోడ్డు నుంచి కునికినపాడు వరకు దీ రోడ్డు నిర్మాణం రూ. 59.50 లక్షలు కంచికచర్ల మండలంలో చీఎ-65 నుంచి ఎస్. అమరావరం వరకు బిట్ రోడ్డు నిర్మాణం ఈ రహదారి పనులు పూర్తయితే ఆయా గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం మరింత మెరుగుపడటంతో పాటు రైతులు విద్యార్థులు వాహనదారులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని ఎమ్మెల్యే సౌమ్య తెలిపారు గనుల కార్యకలాపాలు ఖనిజ రవాణా కారణంగా రహదారులు దెబ్బతిన్న ప్రాంతాలను గుర్తించి వాటి అభివృద్ధికి డంఫ్ నిధులను వినియోగించేలా చర్యలు తీసుకోవడం ద్వారా ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు నందిగామ నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి మెరుగైన రహదారులు తాగునీరు విద్య, వైద్యం సాగునీరు వంటి మౌలిక సదుపాయాలను అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తంగిరాల సౌమ్య తెలిపారు ప్రజల అవసరాలను గుర్తించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించే దిశగా నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే సౌమ్య స్పష్టం చేశారు

# వేములవాడలో కారు, లారీ ఢీ.. పలువురికి తీవ్ర గాయాలు

వేములవాడ / సెప్టెంబర్ 26 ప్రజాదివాస్



వేములవాడ ప్రధాన రహదారిపై ప్రమాదం సంభవించింది. వేగంగా వస్తున్న కారు, లారీ ఎదురెదురుగా బలంగా ఢీకొన్నాయి. ఈ ప్రమాద ధాటికి కారు ముందు భాగం తీవ్రంగా నుజ్జునుజ్జయింది. ఘటన సమయంలో కారులో ప్రయాణిస్తున్న వారికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన వారిని బయటకు తీసి, చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న వేములవాడ పట్టణ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. రోడ్డుపై నిలిచిపోయిన వాహనాలను పక్కకు తొలగించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ఈ ఘటనపై పోలీసులు ప్రమాదానికి గల పూర్తి వివరాలు, కారణాలను సేకరిస్తున్నారు.

# ఎం పి డి ఓ పై తిరగబడ్డ మహిళ సర్పంచులు

**- సభ సాక్షిగా సర్పంచ్‌ల గళమెత్తు!**
**- సర్పంచ్‌లపై ఎందుకీ చిన్నచూపు**
**- ఇందిరమ్మ ఇళ్లపై అధికారుల తీరు పై వివాదం!**
**- ఎంపీడీఓ తీరుపై సభ సాక్షిగా మహిళా సర్పంచ్‌ల మండిపాటు**
**- సర్వసభ్య సమావేశనికి.... అధికారుల డుమ్మా!**
**- సమావేశం నిర్వహించడమే కాదు.. సమస్యలకు పరిష్కారం చూపాలి**
**- తూతూమంత్రంగా మండల సర్వసభ్య సమావేశం.. 33 శాఖలకు 15 మంది అధికారులే హాజరు**

ప్రజాదివాస్

మండల ప్రజల సమస్యలకు పరిష్కారం చూపేందుకు నిర్వహించాల్సిన మండల సర్వసభ్య సమావేశం తూ..తూమంత్రంగా సమావేశం కొనసాగిందని విమర్శలు వ్యక్తమయ్యాయి. మండలంలోని 33 ప్రభుత్వ శాఖల అధికారులు హాజరు కావాల్సి ఉండగా కేవలం 15 మంది అధికారులు మాత్రమే సమావేశానికి హాజరుకావడం చర్చనీయాంశంగా మారింది. ప్రజా సమస్యలపై సమగ్రంగా చర్చించాల్సిన సమావేశానికి అధికారుల గైర్హాజరు పట్ల ప్రజాప్రతినిధులు అసంతృప్తి వ్యక్తం చేశారు. సమావేశంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక అంశం పై మహిళా సర్పంచ్‌లు, మండల స్థాయి అధికారులను తహసిల్దార్, ఎంపీడీఓ లనునిలదీశారు. ఇంటి నిర్మాణానికి సంబంధించిన బిల్లుల విషయంలో సర్పంచ్‌ల విధులు అవసరమని చెబుతూ, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో మాత్రం సర్పంచ్‌ల పాత్ర లేదని చెప్పడం ఏంటని

మహిళా సర్పంచ్‌లు దాట్ల గ్రామానికి చెందిన కొమ్మినేని మంజుల, కుమ్మరి కుంట్ల సర్పంచ్ కార్పోతుల సాయి దుర్గ ప్రశ్నించారు. ఇందిరమ్మ కమిటీలకు సర్పంచ్‌లే చైర్మన్‌లుగా ఉండే పరిస్థితిలో, వారిని పక్కనపెట్టి మండల స్పెషల్ అధికారుల ద్వారా తీర్మానాలు చేయించి లబ్ధిదారులను ఎంపిక చేస్తామని మండల స్థాయి అధికారులు చెప్పడం సమంజసం కాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై మహిళా సర్పంచ్‌లు సభ సాక్షిగా ఎంపీడీఓ తీరును ప్రశ్నించారు. లబ్ధిదారుల ఎంపికలో మాత్రం మమ్మల్ని పక్కన పెడతారా?'' అంటూ వారు నిలదీశారు. గ్రామస్థాయిలో ప్రజలకు సమాధానం చెప్పాల్సింది సర్పంచ్‌లేనని, అలాంటప్పుడు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో తమను పూర్తిస్థాయిలో భాగస్వాములను చేయాల్సిందేనని వారు



స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు నిజమైన అర్హులైన, పూరి గుడిసెల్లో నివసిస్తున్న పేద కుటుంబాలను గుర్తించి లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని ప్రభుత్వం సూచిస్తున్న నేపథ్యంలో, గ్రామస్థాయిలో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం కీలకమని సర్పంచ్‌లు పేర్కొన్నారు. గ్రామంలోని వాస్తవ పరిస్థితులు, పేదల జీవన స్థితిగతులు సర్పంచ్‌లకు తెలిసినందున వారి పాత్రను విస్మరించరాదని కోరారు. గ్రామాల్లో తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, విద్య, వైద్యం, వ్యవసాయం, సంక్షేమ పథకాలు తదితర అంశాలపై ప్రజలకు అనేక సమస్యలు ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు సమావేశానికి మండల స్థాయి అధికారులు రాకపోవడం వల్ల సమస్యలు ఎవరికి చెప్పుకోవాలనే ప్రశ్న తలెత్తింది.

# దమ్మన్నపేట TGMSలో మాక్ పార్లమెంట్

**- ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు**

ప్రజా దివాస్/ గంభీరావుపేట:




గంభీరావుపేట మండలం దమ్మన్నపేటలోని పీఎం శ్రీ మోడల్ స్కూల్, కళాశాలలో శనివారం మాక్ పార్లమెంట్ను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ స్ఫూర్తి, పార్లమెంటరీ విధానాలపై అవగాహన కల్పించడంతో పాటు నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, సంభాషణా నైపుణ్యాలు మరియు సమస్యలపై చర్చించి పరిష్కారాలను సూచించే సామర్థ్యాలను పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. మాక్ పార్లమెంట్‌లో విద్యార్థులు స్పీకర్, ప్రధానమంత్రి, మంత్రులు, ప్రతిపక్ష సభ్యులు తదితర పాత్రలను సమర్థవంతంగా పోషించారు. పార్లమెంట్ సమావేశాల తరహాలో ప్రశ్నోత్తరాలు, చర్చలు, వివిధ ప్రజా సమస్యలపై సభ్యుల అభిప్రాయాలు, ప్రభుత్వ విధానాలపై చర్చ వంటి అంశాలను విద్యార్థులు చక్కగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులకు పాఠ్యపుస్తక జ్ఞానంతో పాటు ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రాయోగిక అవగాహనను కల్పిస్తాయని అన్నారు. భవిష్యత్తులో బాధ్యతాయుతమైన, చైతన్యవంతమైన పౌరులుగా ఎదగడానికి ఈ కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని మాక్ పార్లమెంట్‌ను విజయవంతంగా నిర్వహించారు.

# యువత చదువు, ఉద్యోగ రంగాల్లో రాణించాలి: న్యాయవాది జాజాల రమేష్

ప్రజాదివాస్

జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం నేరెళ్లగోవిందుపల్లె: ఉమ్మడి గ్రామాల్లో గల్లి బాయ్స్, ఈగల్స్, భీమ్ సేన, గోల్డెన్, మహంకాళి, ఫ్రెండ్స్, శ్రీరామ్ సేన, శివాజీ సేన యువజన సంఘాల ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయకులను కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి,

# భారీ బహిరంగ సభకు ఏర్పాట్లపై మంత్రులు, విప్‌ల సమీక్ష సిరిసిల్లలో సీఎం సభ విజయవంతానికి కాంగ్రెస్ నేతల సమన్వయ సమావేశం

**- జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష**

ప్రజాదివాస్





ఈ నెల 30వ తేదీన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే భారీ బహిరంగ సభను విజయవంతం చేయడానికి చేపట్టాల్సిన ఏర్పాట్లపై శనివారం జిల్లా కేంద్రంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ విజయరమణరావుతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. సభకు భారీ సంఖ్యలో ప్రజలను తరలించడం, పార్కింగ్, తాగునీరు, రవాణా, భద్రతా ఏర్పాట్లు, కార్యకర్తల సమన్వయం తదితర అంశాలపై నేతలు చర్చించారు. సీఎం సభను జిల్లాలో చారిత్రాత్మకంగా నిర్వహించి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు పిలుపునిచ్చారు. సభ విజయవంతానికి పార్టీ శ్రేణులు సమష్టిగా కృషి చేయాలని, అన్ని మండలాలు, గ్రామాల నుంచి పెద్దఎత్తున ప్రజలు పాల్గొనేలా చర్యలు చేపట్టాలని నేతలు సూచించారు.

# వేములవాడలో డ్రైనేజీ నిర్మాణ పనులను అడ్డుకున్న స్థానికులు

**- ఘటన స్థలానికి పట్టణ ఎస్సై శ్రీనివాస్**
**- 80 ఫీట్ల రోడ్డు వెడల్పు పనుల్లో కాలువ నిర్మాణంపై వివాదం: వివరాలు సేకరించిన ఎస్సై**

ప్రజాదివాస్





వేములవాడ పట్టణంలోని మూలవాగు నుండి శ్రీరాజరాజేశ్వరస్వామి దేవస్థానం వరకు చేపట్టిన 80 ఫీట్ల రహదారి వెడల్పు పనుల్లో భాగం నిర్మిస్తున్న మురికి కాలువల నిర్మాణ తీరుపై స్థానికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. మహంకాళి ఆలయం సమీపంలో 80 ఫీట్ల రోడ్డుకు ఆనుకుని ఉన్న ఇళ్ల (ఇంటి నంబర్లు 2-5-58/1, 2-5-58/2, 2-5-58/3, 2-5-58/4, 2-5-58/5) వద్ద నిబంధనలకు విరుద్ధంగా మురికి కాలువ నిర్మిస్తున్నారని ఆరోపిస్తూ స్థానికులు పనులను అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న పట్టణ ఎస్సై శ్రీనివాస్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. రోడ్డు వెడల్పు సమయంలో కాంట్రాక్టర్ మురికి కాలువ నిర్మించకపోవడంతో తాము తాత్కాలికంగా కాలువను నిర్మించుకున్నామన్నారు. అయితే, ఇప్పుడు కాంట్రాక్టర్ రోడ్డు మధ్య భాగం నుంచి 35 ఫీట్ల వ్యవధి వదిలి కాలువ నిర్మించాల్సి ఉండగా, ఇతర ఇళ్ల వద్ద ముందు భాగాన నిర్మించి, తమ ఇంటి వద్ద మాత్రం తాము వేసుకున్న తాత్కాలిక కాలువకు కలుపుతూ నిర్మిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల తాము దాదాపు 10 ఫీట్ల మేర స్థలాన్ని కోల్పోవాల్సి వస్తోందని, నిబంధనల ప్రకారం రోడ్డు మధ్య నుండి 35 ఫీట్లను విడిచిపెట్టి మురికి కాలువ నిర్మించేలా చూడాలని స్థానికులు కోరారు. ఘటనపై ఎస్సై శ్రీనివాస్ వివరాలు అడిగి తెలుసుకుని, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**- ప్రైవేట్ ఆసుపత్రులకు ధీటుగా ఆధునిక వైద్య సదుపాయాలతో ప్రభుత్వ ఆసుపత్రులు**
**- వైద్యులు, సిబ్బంది 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండాలి**
**- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

ప్రజాదివాస్

పరకాల 100 పడకల ఏరియా ఆసుపత్రిలో ఓపీ సేవలను జిల్లా కలెక్టర్ శ్రీమతి చాహత్ బాజ్‌పాయితో కలిసి ప్రారంభించిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శనివారం పరకాల పట్టణంలో నూతనంగా నిర్మించి,అందుబాటులోకి తీసుకువచ్చిన 100 పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఓపీ వైద్య సేవలను హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయితో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. అంతకముందు ప్రభుత్వ ఆసుపత్రి ముందు గణపతి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే స్వయంగా ఆసుపత్రిలో వైద్యులతో ఆరోగ్య పరీక్షలు చేయించుకుని ఓపీ సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఫార్మసీ, జనరల్ వార్డు, గైనకాలజీ, ఏఎన్‌సీ, ల్యాబొరేటరీ తదితర విభాగాలను ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, వైద్యాధికారులు ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చిన రోగులకు వైద్యులు వివిధ పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. ప్రజలు వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా పరకాల పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఈ ఆసుపత్రి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. పరకాలలో నూతనంగా నిర్మించి అందుబాటులోకి తీసుకువచ్చిన 100 పడకల ఏరియా ఆసుపత్రి ద్వారా పరకాల నియోజకవర్గ ప్రజలకు మెరుగైన, నాణ్యమైన ప్రభుత్వ వైద్యం మరింత అందుబాటులోకి వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ దృష్టికి తీసుకెళ్లి పెండింగ్ బిల్లులను మంజూరు చేశామన్నారు. 12 డిపార్ట్మెంట్ లో దాదాపు 27 మంది వైద్యులతో వైద్యసేవలు అందిస్తున్నారు. ఆసుపత్రిలో ఇంకా ఏవైనా వైద్య సదుపాయాలు అవసరమైతే తమ దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్యులు, సిబ్బంది



సమన్వయంతో పనిచేయాలని కోరారు. వైద్యులు, సిబ్బంది 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండేలా సేవలు అందించాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించినప్పుడే ప్రజల్లో ప్రభుత్వ వైద్యంపై మరింత నమ్మకం పెరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రైవేట్ ఆసుపత్రులకు ధీటుగా ఆధునిక వైద్య సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తోందని పేర్కొన్నారు. వైద్యులు, సిబ్బంది సహకారంతో పరకాల ఏరియా ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేసి ాాం కేటగిరీకి తీసుకువచ్చేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్, మున్సిపల్ కమిషనర్ పవన్, ఆర్డీవో డీఎస్ వెంకన్న, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వంశీకృష్ణ, పలువురు ప్రజాప్రతినిధులు, వైద్యులు, వైద్య సిబ్బంది, అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# జోరుగా అక్రమ ఇసుక వ్యాపారం :

**- అధిక లోడుతో వెళుతున్న ఇసుక ట్రాక్టర్లు : ట్రాక్టర్ ట్రాలీలకు నెంబర్లు ఉండవు**
**- పట్టించుకోని అధికారులు**

ప్రజాదివాస్

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలో జోరుగా ఇసుక వ్యాపారం నడుస్తుంది అడ్డుకునే నాధుడే లేకుండా అడ్డ అదుపు లేకుండా జోరుగా సాగుతుంది ట్రాక్టర్ ట్రాలీలకు నెంబర్లు ఉండవు రిజిస్ట్రేషన్ కాగితాలు ఇన్సూరెన్స్ కాగితాలు ఉండవు పైగా అధిక లోడుతో వెళుతున్న పట్టించుకునే నాథుడే కరువు నియోజకవర్గంలోని పెగడపల్లి మండలంలో అధిక లోడుతో వెళుతున్న ట్రాక్టర్ ట్రాలీ కి నెంబర్ ప్లేట్ అగుపించదు ఇష్టారాజ్యంగా ఇసుక దోపిడీ జరుగుతున్న పట్టించుకునే అధికారులు కరువు ఇదే విధంగా ఎండపల్లి మండలం పెద్దపెల్లి జిల్లా పాలకుర్తి ధర్మారం మండలం, గొల్లపల్లి వెలుగటూరు మండలాలలో అక్రమ ఇసుక వ్యాపారం జోరుగా సాగుతున్న అధికారులు అటువైపు కన్నెత్తైనా చూడరు ఇసుక వ్యాపారులు అధికారులకు వాటాలు ముట్టజెప్పి ఇసుక వ్యాపారం ఏదేచ్ఛగా రవాణా జరుగుతున్న ఇసుక వ్యాపారాలు అడ్డుకునే అధికారులు కరువు పై అధికారులు దృష్టి సారించాలని నియోజకవర్గ ప్రజలు అంటున్నారు ఇసుక వ్యాపారస్తులు మూటగా ఏర్పాటు సిండికేట్ గా జోరుగా ఇసుక వ్యాపారం కొనసాగిస్తున్నారు ఈ ఇసుక ట్రాక్టర్లతో అక్కడక్కడ యాక్సిడెంట్లు కూడా జరుగుతున్న అధికారులకు చలనం లేదు ట్రాక్టర్లకు ట్రాలీలకు నెంబర్ ప్లేట్లు ఉండవు అధికలోడు ట్రాక్టర్లో డెక్కుల మోత ఇలా దళారులు ఆడింది ఆటా పాడిందే పాట మాకు ఆ నాయకుడు ఉన్నాడు ఈ నాయకుడు ఉన్నాడు అధికార పార్టీ చోట మోట నాయకుల పేర్లు చెప్పుతు ఇసుకను ఇంత యదేచ్ఛగా అక్రమ రవాణా జరుగుతున్న ఏ ఒక్కరూ అడగరు ఇసుక మాఫియా వ్యాపారానికి చెక్ పడేది ఎన్నడో మరి ? ఇంత ఈ ఇసుక ఎక్కడ నుండి వస్తుందంటే వివరాలలో పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం మోర్ మూర్ గ్రామం నుండి అదేవిధంగా జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం బీర్పుర్ మండలాల నుండి వందల సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా జగిత్యాల జిల్లాలోని బీర్పూర్ ధర్మపురి బుగ్గారం మండలాల సరఫరా అదేవిధంగా పెద్దపెల్లి జిల్లా ధర్మారం పాలకుర్తి మండలా ల తో పాటు జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలోని ఎండపల్లి మండలం వెలుగటూరు మండలం పెగడపల్లి, గొల్లపల్లి మండలాలలో మోర్ మూరు నుండి ట్రాక్టర్ల ద్వారా ఇసుకను ఎదేచ్ఛగా అక్రమ రవాణా జరుపుతూన్నారు ఇసుక అక్రమ రవాణా జరుపుతున్న పట్టించుకున్న వారు కరువు కొన్ని ట్రాక్టర్లకు సరి అయిన పత్రాలు ఉండవు డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్సు ఉండదు ఇంత జరుగుతున్నా అటు మైనింగ్, రెవెన్యూ శాఖ ఆర్టీవో పోలీస్ తదితర శాఖల అధికారులు పట్టించుకోరు





ఇసుక దందా ముఠా ఇంత ఇసుక అక్రమ రవాణా జరుపుతున్న అక్కడక్కడ యాక్సిడెంట్లు కూడా జరుగుతున్న అధికారులు చట్ట ప్రకారం సరి అయిన చర్యలు ఉండవు అని పట్టించుకోవడంలేదని ధర్మపురి నియోజకవర్గ ప్రజలు మాట్లాడుకుంటున్నారు ఇసుక అక్రమ వ్యాపారం జరుపుతూ కోట్లకు పడగలెత్తుతున్న దళారుల ఆగడాలను అడ్డు కోవడంపై అధికారులు దృష్టి పెట్టి అక్రమ రవాణా జరుగుతున్న ఇసుక వ్యాపారానికి చెక్కు పెట్టాలని ధర్మపురి నియోజకవర్గం ప్రజలు కోరుతున్నారు

14

# శ్రీ దత్తాత్రేయ లక్ష్మీనారాయణ మందిరంలో వినాయకుడి నిమజ్జనం

**- ఎస్ ఎస్ కే సమాజ్ అధ్యక్షుడు గటడి ఆనంద్ సీనియర్ (న్యాయవాది) కార్యదర్శి డీకే రాజేష్**

ప్రజాదివాస్

ఆర్మూర్ లో శ్రీ దత్తాత్రేయ లక్ష్మీనారాయణ మందిరంలో భక్తిశ్రద్ధలతో పూజలు ప్రతిరోజు అధిక సంఖ్యలో భక్తులు ఎస్ ఎస్ కే క్షత్రియ బంధువులు మిత్రులు సోదరులు మహిళలు అధిక సంఖ్యలో వచ్చి చక్రిభజన కార్యక్రమం నిర్వహించారు. ఎస్ ఎస్ కే మహిళా మండలి వారు గోల్ బంగ్లా వద్ద క్షత్రియ సోదరులు మహిళలు అధిక సంఖ్యలో వచ్చి చక్రిభజన కార్యక్రమం నిర్వహించారు. ఈ చక్రిభజన లో ఎస్ ఎస్ కె సమాజ్ కు హిందు వాహిని వారు మొట్ట మొదటిసారి గా మెమొంటో బహుకరించారు. శ్రీ దత్తాత్రేయ లక్ష్మీనారాయణ ఆలయంలో ఆనవాయితీగా ప్రతి సంవత్సరం వినాయకుడి కి ప్రతిష్టించడం జరుగుతుంది. కానీ మొట్ట మొదటిసారి గా ఎస్ ఎస్ కె శ్రీ లక్ష్మీనారాయణ ఆలయంలో వినాయకుడికి మెమొంటో ఇవ్వడం జరిగింది. ఆర్మూర్ లో వినాయకుడి మొదటి స్థానంలో ఉన్న శ్రీ దత్తాత్రేయ లక్ష్మీనారాయణ వినాయకుడికి ఘనంగా సత్కరించారు. గోల్ బంగ్లా వద్ద చక్రిభజన చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ వందల కొద్దిసోదరులు పాల్గొన్నారు. ఎస్ ఎస్ కె కార్యవర్గ సభ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని విగ్నేశుని ఆశీస్సులు పొందారు.



# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి డివిజన్ కమిటీల పునర్నిర్మాణం

**– డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి**

ప్రజాదివాస్
వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని 4 డివిజన్ల కమిటీల భర్తీ కార్యక్రమం విజయవంతం ముఖ్య అతిథిగా హాజరై దిశానిర్దేశం చేసిన హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు హనుమకొండ (భట్టుపల్లి): తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు,డీసీసీ అధ్యక్షులు సూచన మేరకు గతంలో రద్దయిన డివిజన్ కమిటీల పునర్నిర్మాణ ప్రక్రియలో భాగంగా వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య సమావేశం స్థానిక ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు సూచన మేరకు44, 45, 46 డివిజన్ల అధ్యక్షులు జక్కుల సదానందం,కర్ర హరీష్ రెడ్డి వస్కుల శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో భట్టుపల్లిలోని ఏ జి ఆర్ గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ కమిటీల భర్తీ జరుగుతోందని తెలిపారు. ప్రతి డివిజన్‌లోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,మరియు యువత పెద్ద సంఖ్యలో భాగస్వాములై డివిజన్ కమిటీల నిర్మాణాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 44, 45, 46, మరియు 64వ డివిజన్ల కమిటీల భర్తీ కోసం 45 వ డివిజన్ అధ్యక్షులు కర్ర హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో నియమించబడిన డివిజన్



ఇంచార్జ్ లు కోయ్యాడ శ్రీనివాస్,శనిగరపు వీరేశ లింగం, పాలెం తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఈ పునర్నిర్మాణ ప్రక్రియ క్రమశిక్షణతో, సమయపాలనతో జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుల తో పాటు ఎస్సీ సెల్ ఛైర్మన్ అరూరి సాంబయ్య, నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, వివిధ డివిజన్ల ప్రతినిధులు, మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సొంత పనులకు పంచాయతీ ట్రాక్టర్



ప్రజాదివాస్
గ్రామీణ పల్లెలు పరిశుభ్రవంగా ఉంచుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతి గ్రామపంచాయతీకి ట్రాక్టర్ మంజూరు చేస్తే గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వ ట్రాక్టర్‌లను వినియోగించుకోకుండా సర్పంచ్‌లు తమ స్వంత ట్రాక్టర్‌లుగా వ్యవహరిస్తున్నారని మండలంలోని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామాలలో చెత్తను డంపింగ్‌కు తరలించడంతో పాటు హరితహారం, ప్రకృతి వనం లాంటి మొక్కలకు ట్యాంకర్ ద్వారా నీటిని సరపరా చేయాలని ఉద్దేశంతో ప్రభుత్వం పంచాయతీ కార్యాలయాలకు ట్రాక్టర్లను ప్రభుత్వం మంజూరు చేస్తే దానికి భిన్నంగా సర్పంచ్‌లు తమ ప్రైవేట్ పనులకు వినియోగించుకొని డబ్బులు పోగుచేస్తుకుటున్నారని పలువురు వాపోతున్నారు. బొడ్లాడ సర్పంచ్ వాడుకుంటున్నారని శనివారం గ్రామస్థులు. ఆరోపించారు. ప్రభుత్వం యంత్రాలను స్వంత పనులకు అదే విధంగా ప్రైవేట్ పనులకు వాడుకొని సొమ్ము చేసుకుంటున్న సర్పంచ్‌లపై చర్యలు తీసుకోవాల ని గ్రామస్థులు కోరుతున్నారు.

# తుఫాను నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

**– పంటలు, పండ్ల తోటలకు తీవ్ర నష్టం.. నష్టపరిహారం చెల్లించాలి: మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య**

ప్రజాదివాస్
ఇటీవల కురిసిన భారీ వర్షాలు, తుఫాను ప్రభావంతో తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే, సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు గుమ్మడి నరసయ్య డిమాండ్ చేశారు. సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ దమ్మపేట మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణకు గండుగలపల్లి క్యాంపు కార్యాలయంలో రైతుల సమస్యలపై మెమోరాండం అందజేశారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో గుమ్మడి నరసయ్య మాట్లాడుతూ.. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, తుఫాను కారణంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పలు మండలాల్లో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని తెలిపారు. ముఖ్యంగా దమ్మపేట మండలంలోని జగ్గారం, గుర్వాయిగూడెం తదితర గ్రామాల్లో మామిడి, జీడిమామిడి, పామాయిల్ తోటలతో పాటు వరి, మొక్కజొన్న, పత్తి పంటలకు భారీ నష్టం వాటిల్లిందన్నారు.



ఇప్పటికే రైతులు అనేక సమస్యల మధ్య పంటలు సాగు చేశారని, పంటలు చేతికొచ్చే సమయంలో తుఫాను, భారీ వర్షాలు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం గుర్తించి, పంటల వారీగా సమగ్ర నష్టం అంచనా వేసి తక్షణమే నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో దెబ్బతిన్న రోడ్లు, వంతెనలు, విద్యుత్ వ్యవస్థను వెంటనే పునరుద్ధరించాలని, వర్షాలు, తుఫాను కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను కూడా పరిష్కరించాలని కోరారు. నిరుపేదలకు ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి నియోజకవర్గంలో అనేకమంది నిరుపేదలు సొంత ఇళ్లు, ఇంటి స్థలాలు లేక అద్దె ఇళ్లలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నరసయ్య తెలిపారు. ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురైన ప్రాంతాలను గుర్తించి వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని, అర్హులైన నిరుపేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలని కోరారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోడు సాగుదారులకు పట్టాలు ఇవ్వాలి ఏళ్ల తరబడి పోడు భూముల్లో సాగు చేసుకుంటూ జీవిస్తున్న గిరిజన, గిరిజనేతర పేదలందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని ఆయన కోరారు. గతంలో కొంతమందికి మాత్రమే పట్టాలు అందాయని, ఇంకా అనేకమంది పోడు సాగుదారులకు పట్టాలు రాకపోవడంతో అటవీశాఖ అధికారుల నుంచి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పోడు సాగుదారుల సమస్యను పరిష్కరించి, అర్హులైన వారందరికీ పట్టాలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము, సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్, మండల కార్యదర్శి కురసం ముత్యాలరావు, పండూరి వీరబాబు, బండి ఆదినారాయణ, కేసరి వెంకటేష్, లింగాలపల్లి గ్రామ సర్పంచ్ ఊకే అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మకు ఘన నివాళి అర్పించిన రాచకొండ మధు

ప్రజాదివాస్
తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను దంతాలపల్లి మండలంలోని కుమ్మరి కుంట్ల గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా చాకలి ఐలమ్మ ఫ్లెక్సీ కి 10వ వార్డు మెంబర్ రాచకొండ మధు, రాచకొండ రామ్మూర్తి, పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ పోరాటానికి, హక్కుల సాధనకు చాకలి ఐలమ్మ చూపిన చొరవ, ధైర్యం ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి అమరం: తెలంగాణ చౌక్‌లో ఘనంగా 131వ జయంతి వేడుకలు

**–భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసం పోరాడిన వీరవనిత ఐలమ్మ: బీసీ సాధికారిత సంఘం**

**– ఐలమ్మ ఆశయ సాధనకు కృషి చేయాలి: ఘనంగా నివాళు లర్పించిన బీసీ నేత పొలాస నరేందర్**

ప్రజాదివాస్



బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో వీరవనిత చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను స్థానిక తెలంగాణ చౌక్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ చౌక్‌లోని ఐలమ్మ విగ్రహానికి బీసీ సాధికారిత సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం బీసీ సాధికారిత సంఘం ఉత్తర తెలంగాణ జిల్లాల ఇంచార్జీ పొలాస నరేందర్, రాష్ట్ర రజక సంఘం నేత లింగంపల్లి దేవయ్య మాట్లాడారు. 1895 సెప్టెంబర్ 26న వరంగల్ జిల్లా జనగామ తాలూకా కిస్టాపూర్ గ్రామంలో జన్మించిన చాకలి ఐలమ్మ, తెలంగాణ సాయుధ పోరాటంలో చూపిన ధైర్యసాహసాలు అజరామరమని పొలాస నరేందర్ పేర్కొన్నారు. నిజాం పాలనలో దొరలు, దేశ్‌ముఖ్‌లు, జమీందార్ల దౌర్జన్యాలు, వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా కొంగు నడుముకు చుట్టి కొడవలి చేతబట్టి వీరోచితంగా పోరాడిన నిప్పుకనిక ఐలమ్మ అని కొనియాడారు. ఉద్యమం నుంచి వైదొలిగేలా భర్త నర్సయ్య, కుమారులపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపినా, ఆస్తులను ధ్వంసం చేసినా ఐలమ్మ ఏమాత్రం వెరవకుండా సింహంలా నిలబడి పోరాడిందన్నారు. ఐలమ్మ అందించిన పోరాట స్ఫూర్తితోనే సాయుధ పోరాటంలో 3 వేల గ్రామాలు నిజాం నిరంకుశత్వం నుంచి విముక్తి పొంది, 10 లక్షల ఎకరాల భూమి పేదలకు దక్కిందని గుర్తుచేశారు. 1985 సెప్టెంబర్ 10న ఐలమ్మ భౌతికకాయం నేలకొరిగినా, ఆమె ఆశయాలు, ఆలోచనలు తరతరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని లింగంపల్లి దేవయ్య అన్నారు. సబ్బండ వర్గాలు, బడుగు బలహీనవర్గాల హక్కులు, మహిళా సాధికారత కోసం ఐలమ్మ చూపిన బాటలో ప్రతి ఒక్కరూ పయనించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ నేతలు కనపర్తి సుధాకర్, బొజ్జ రమేష్, చింతలకోటి రామస్వామి గౌడ్, మొగిలి అంజయ్య, నేరేళ్ళ నర్సయ్య, శబాస్ పేల్లి బాలమల్లు, కుంభం రవి, వట్టేముల పాట దేవయ్య, అద్దంకి సత్తయ్య, డి. చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.
6

# వినాయక చవితి ఉత్సవాల విజయవంతానికి కృషి చేసిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు

**– ఉత్సవ కమిటీ అధ్యక్షులు యెర్రా కామేష్**

ప్రజాదివాస్
కొత్తగూడెం .. పదకొండు రోజుల పాటు అత్యంత భక్తి శ్రద్ధలతో వినాయక చవితి ఉత్సవాలు జరుపుకుని,నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నామని గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు,న్యాయవాది యెర్రా కామేష్ అన్నారు. శనివారం స్థానిక భజనమందిర్ సమీపం లోని వివేకానంద స్కూల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుల,మతాలకు అతీతంగా జరుగుతున్న ఈ పండుగను,సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుంటూ చిన్నా, పెద్దా తేడా లేకుండా గణనాధునికి ఘనంగా వీడ్కోలు పలికారని పోలీస్ శాఖ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అద్భుతంగా విధులు నిర్వహించారని,మున్సిపల్ అధికారులు,సిబ్బంది, ఎలక్ట్రిసిటీ,రెవెన్యూ ప్రతీ ప్రభుత్వ శాఖ సహకరించడం వల్ల ఈ వేడుకలు ఇంత ఘనంగా నిర్వహించామని పేర్కొన్నారు.. యువత కూడా చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ మాలలు ధరించి ఆధ్యాత్మిక వాతావరణంలో పండుగను జరుపుకోవడం శుభసూచకమని అభినందించారు...గత 37 సంవత్సరాలుగా పట్టణంలో గణేష్ విగ్రహాలకు వీడ్కోలు పలుకుతూ సూపర్ బజార్ వద్ద ఏర్పాటు చేస్తున్న వేదిక మరోసారి తన ఆనవాయితీ కొనసాగిస్తూ అద్భుతంగా నిర్వహించడం సంతోషాన్ని కలిగించిందనీ వచ్చే ఏడాది కూడా మరింత శోభాయమానంగా నిర్వహించేందుకు సహకారం అందించాలని



కోరారు... ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షుడు ఆంధ్రప్రభ లక్ష్మణ్,ప్రధాన కార్యదర్శి దారా రమేష్,కోశాధికారి వందనపు శ్రీధర్,కుడిక్యాల సమ్మయ్య,మెరుగు చింటేశ్వర్,నాగుల రవికుమార్,కూసనా సాగర్. తదితరులు పాల్గొన్నారు

# చాకలి ఐలమ్మకు ఘన నివాళులు అర్పించిన రాజనాల శ్రీహరి



ప్రజాదివాస్
చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో పాల్గొని పూలమాలలు వేసిన గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి మాట్లాడుతూ చాకలి ఐలమ్మ ఒక వ్యక్తి కాదు ఒక పోరాట స్ఫూర్తి అన్నదారిన వర్గాల ఆత్మ గౌరవానికి పత్రిక మహిళా శక్తికి నిదర్శనం భూమి హక్కులు ఆత్మగౌరవం కోసం ఆమె ఆనాటి ఆధిపత్య భూస్వామ్య వ్యవస్థను ధైర్యంగా ఎదుర్కొన్నారని అన్నారు ఆమె పోరాటం తెలంగాణ చరిత్రలో సామాజిక న్యాయం కోసం జరిగిన ముఖ్యమైన పోరాటంలో ఒకటని పేర్కొన్నారు ఆమె సేవలు మరువలేరని రాజనాల శ్రీహరి అన్నారు ఈ కార్యక్రమంలో విశ్వనాథ్ కుషాల్ రామచందర్ శివ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకు సమ్మెతో లాభం నష్టం ఎవరికి?

**- తెలంగాణ శ్రీనివాస్ నాయక్**

ప్రజాదివాస్
యావత్ భారతదేశం లో ఉన్న ఏడు ప్రతినిధుల సంఘాలు.. ఎనిమిది లక్షలకు పైగా బ్యాంకింగ్ సిబ్బందులకు ప్రాతినిధ్యం వహిస్తున్న యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ ( యు ఎఫ్ బి యు ) ఈనెల 28 నుండి మూడు రోజులపాటు సమ్మెకు పిలుపునివ్వడంతో లాభం నష్టం ఎవరికి ఈ సమాధానం కేంద్ర ప్రభుత్వం తెలుపాలని సామాజిక జాతీయ భావం గల ఉద్యమ నేత, నర్సంపేట కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి తెలంగాణ శ్రీనివాస్ నాయక్ ప్రశ్నించారు. బ్యాంకు ఉద్యోగుల ప్రధాన డిమాండ్లను పరిష్కరించడంలో కేంద్ర కార్మిక శాఖ డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ విఫలమయ్యారని అన్నారు.వారానికి ఐదు రోజులు సెలవులు ఇస్తే అదనంగా 50 నిమిషాల పాటు మరో రోజు పని చేస్తామని ఉద్యోగస్తులు స్పష్టం చేస్తున్న కూడా ప్రభుత్వ వైఖరి మారకపోవడం విచారకరమన్నారు.ఆర్.బి.ఐ, ఐఆర్డీఏఐ, సెంట్రల్ గవర్నమెంట్, ఐటి రంగాల్లో ఐదు రోజుల పని దినాలు అమలు చేస్తున్నారని అంతేకాదు 2024 మార్చి వేతన ఒప్పందం సమయంలో ఐదు రోజుల బ్యాంకింగ్ సూత్రపాయంగా సంతకాలు జరిగాయని ప్రభుత్వం ఇప్పుడు మొండి వైఖరితో బ్యాంకు ఉద్యోగస్తులను ఇబ్బందులు గురి చేస్తుందని దీని మూలంగా తీవ్రమైన మానసిక ఒత్తిడి, సిబ్బంది కొరత, ఆరోగ్యం కుటుంబ సమతుల్యత దెబ్బతింటున్నాయని తక్షణమే వారి సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో ప్రజల కు చిన్న, సన్నా కార వ్యాపారులకు ఇలా అనేక రకాలుగా ప్రతికూల అంశంగా మారబోతుందని తక్షణమే సామరస్యంతో వారి డిమాండ్ లను పరిష్కరిస్తూ యధావిధిగా బ్యాంకులు తెరిచి ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని తెలంగాణ శ్రీనివాస్ నాయక్ విజ్ఞప్తి చేశారు లేనిపక్షంలో బ్యాంకు సిబ్బంది సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు మద్దతుగా ఉంటామని హెచ్చరించారు.



# ఆర్చరీలో రాష్ట్ర స్థాయి ఎంపిక పోటీలు ప్రారంభం..



ప్రజాదివాస్
(ఎస్.జి.ఎఫ్) ఆధ్వర్యంలో ఆర్చరీ క్రీడాంశంలో రాష్ట్ర స్థాయి ఎంపిక పోటీలను శనివారం బాన్సువాడ మండలంలోని తిరుమలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి నా+ఖీ కన్వీనర్, మండల విద్యాశాఖాధికారి పి. నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్చరీ క్రీడ విద్యార్థుల్లో ఏకాగ్రత, లక్ష్యసాధన, పట్టుదలను పెంపొందిస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు సైతం ప్రతిభను చాటుకుని జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎస్.జి.ఎఫ్. జిల్లా సెక్రటరీ ఈద శ్రీధర్, స్థానిక గ్రామ సర్పంచ్ సాయిగౌడ్, ఉప సర్పంచ్ ఖలీల్, ఉమ్మడి జిల్లాలకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు (పి.డి.లు), వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.పోటీలను పారదర్శకంగా నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# సింగూర్ ప్రాజెక్టు వద్ద చిరు వ్యాపారులకు నోటీసులు - ఆందోళనలో వ్యాపారులు

**-దుకాణాలు తొలిగిస్తే మా కుటుంబాలు రోడ్డున పడతాయి చిరు వ్యాపారస్తుల ఆవేదన**

ప్రజాదివాస్
సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలంలోని సింగూర్ గ్రామంలో చిరు వ్యాపారులు నిర్వహిస్తున్న దుకాణాలను తొలగించాలని ఇరిగేషన్ శాఖ అధికారులు నోటీసులు జారీ చేశారు.మండల తహసీల్దార్ సింగూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ద్వారా నోటీసులు అందజేసినట్లు వ్యాపారులు తెలిపారు. నిర్ణీత గడువులోగా దుకాణాలు తొలగించకపోతే జేసీబీలతో తొలగిస్తామని నోటీసులో పేర్కొన్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సింగూర్ ప్రాజెక్టు పర్యటక ప్రాంతం చేస్తామని అధికారులు చెపుతున్నారు. సింగూర్ పర్యటక ప్రాంతం అయితే సింగూర్ చాలా అభివృద్ధి చెందుతుంది సింగూర్ ప్రాజెక్టు చూడడానికి వివిధ జిల్లాల నుండి పర్యటకులు వస్తూ ఉంటారు కానీ వారు వస్తే కనీసం నీళ్లు తాగుదామంటే కూడా సింగూర్ లో ఉన్న చిరు వ్యాపారుల దుకాణాలు తీసేస్తే వచ్చిన పర్యటకులకు ఏమి తాగుతారు లేదా ఎలా సేద తీసుకుంటారు అని వ్యాపారులు వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**వ్యాపారుల ఆవేదన:**

సింగూర్ చిరు వ్యాపారుల దుకాణాలు





వికలాంగులవి ఉన్నాయి, ఆ వికలాంగుల దుకాణాలు తొలగిస్తే వారి జీవనోపాధ్యాయులు పడతాయి, మా జీవనోపాధి పూర్తిగా ఈ చిన్న దుకాణాలపైనే ఆధారపడి ఉన్నాయి. దుకాణాలు తీసేస్తే మా కుటుంబాలు రోడ్డున పడతాయని చిరు వ్యాపారులు వాపోతున్నారు. ప్రభుత్వం మాకు ప్రత్యామ్నాయం చూపించాలని కోరుతున్నారు.లేకపోతే మా కుటుంబాలు రోడ్డున పడుతాయని ఆలా అయితే మాకు ఆత్మహత్య లు చేసుకోవలసిన వస్తుంది అని అన్నారు.ఈ విషయంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ జోక్యం చేసుకొని, చిరు వ్యాపారుల పట్ల దయతో వ్యవహరించి, దుకాణాల తొలగింపును నిలిపివేయాలని సింగూర్ ఏరిగేషన్ శాఖ అధికారులకు చెప్పి మా దుకాణాలు తొలిగించొదని వ్యాపారులు విజ్ఞప్తి చేస్తున్నారు.పేదల పొట్ట కొట్టే విధంగా వ్యవహరించవద్దని, మానవతా దృక్పథంతో ఆలోచించాలని వారు కోరుతున్నారు.

**సింగూర్ చిరు వ్యాపారాలు గ్రామ పంచాయతీకి వినతి**

సింగూర్ గ్రామపంచాయతీ పాలనాధికారి గ్రామ సర్పంచ్ కు చిరు వ్యాపారులందరూ కలిసి మా దుకాణాలు తొలగించోద్దని వారికి వినతిపత్రం అందజేశారు ఇరిగేషన్ శాఖ అధికారులతో మాట్లాడి మరియు ప్రభుత్వ అధికారులతో మాట్లాడి దుకాణాలను తొలగించకుండా తగు చర్యలు తీసుకొవాలని కోరారు. సింగూర్ రోడ్డు వెడల్పు చేసేటప్పుడు చిరు వ్యాపారులు అందరు కలిసి స్వచ్ఛందంగా మా దుకాణాలను ఇంకా లోపలికి వేసుకోమంటే వేసుకుంటామని వారు అన్నారు. అనంతరం పుల్కల్ తాసిల్దార్ గారికి మరియు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి కలెక్టర్ కలిసి వినతి పత్రం అందజేస్తామని అన్నారు దీని యెడల కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేపడతామని చిరు వ్యాపారు వారి ఆవేదన వ్యక్తం చేశారు.
29

# హోటల్స్, రెస్టారెంట్లపై ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆకస్మిక తనిఖీలు..

ప్రజాదివాస్



తెలంగాణ ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆదేశాల మేరకు కామారెడ్డి, భిక్కనూర్ ప్రాంతాల్లోని హోటల్స్, రెస్టారెంట్లలో ఫుడ్ సేఫ్టీ అధికారులు శనివారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు హోటల్స్, రెస్టారెంట్లలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.తనిఖీల్లో పరిశుభ్రత లోపాలతో పాటు (ఎఫ్.ఎస్.ఎస్.ఏ.ఐ.) లైసెన్స్ లేదా రిజిస్ట్రేషన్ లేకుండా ఆహార వ్యాపారం నిర్వహిస్తున్న వారిని అధికారులు గుర్తించారు. నిబంధనలు పాటించని వారికి నోటీసులు జారీ చేశారు.ఆహార పదార్థాల్లో వినియోగించేందుకు నిల్వ ఉంచిన సింథటిక్ ఫుడ్ కలర్స్‌ను అధికారులు అక్కడికక్కడే ధ్వంసం చేశారు. అలాగే అనుమానిత ఆహార పదార్థాల శాంపిళ్లను సేకరించి విశ్లేషణ నిమిత్తం నాచారంలోని స్టేట్ ఫుడ్ ల్యాబొరేటరీకి పంపించారు.ల్యాబ్ రిపోర్టుల ఆధారంగా నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అక్ట్ ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని ఫుడ్ సేఫ్టీ అధికారులు తెలిపారు.

# తెలంగాణ పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన ధీరవనిత చాకలి ఐలమ్మ

**- ఆమె ధైర్యం.. నేటి తరానికి స్ఫూర్తిదాయకం:**

**- తూప్రాన్ రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు**

**- చాకలి ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన ప్రజాప్రతినిధులు**

ప్రజాదివాస్
తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం కోసం పోరాడిన ధీరవనిత, వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని తూప్రాన్‌లో ఘనంగా నిర్వహించారు. తూప్రాన్ రజక మెడల్ సంఘం ఆధ్వర్యంలో శనివారం పాత మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి పలువురు ప్రజాప్రతినిధులు, ప్రముఖులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్ మాట్లాడుతూ.. సామాజిక అన్యాయాన్ని, అణచివేతను ధైర్యంగా ఎదుర్కొన్న చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శప్రాయమన్నారు. తెలంగాణ ప్రజల పోరాట పటిమను ప్రపంచానికి చాటిన ధీరవనితగా ఐలమ్మ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు.సబ్బండ వర్గాల ఆత్మగౌరవానికి, మహిళా చైతన్యానికి చాకలి ఐలమ్మ ఒక ప్రతీకగా నిలిచారని అన్నారు. ప్రతికూల పరిస్థితుల్లోనూ వెనుకడుగు వేయకుండా హక్కుల కోసం ఆమె సాగించిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఐలమ్మ ఆశయాలను స్మరించుకుంటూ సమాజంలో సమానత్వం, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. చాకలి ఐలమ్మ సేవలు, పోరాటం, త్యాగం చిరస్మరణీయమని పేర్కొంటూ ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బొంది రజినీ రవీందర్ గౌడ్, వైస్ చైర్మన్ కొక్కొండ సమతా కాశిరెడ్డి, కౌన్సిలర్లు చెలిమెల రాములు, జైపాల్ రాథోడ్ నాయక్, సత్యలింగం, బొడ్డు రాధా శ్రీనివాస్, ఐలేని యాదవ్, తూప్రాన్ రజక మెడల్ సంఘం నాయకులు, మాజీ వార్డు సభ్యులు పోతరాజు ధనరాజు, లింగం, ఎలాం, యాదగిరి, రాజయ్య, బలగం మిత్ర బృందం నాయకులు మామిడి వెంకటేశం, లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్, లయన్ డాక్టర్ ప్రదీప్ సింహ, శ్రీనివాస్ చారి, రాజు చారి, కృష్ణ, లక్ష్మణ్, మచ్చ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.
32







# వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి ఆదర్శం..



ప్రజాదివాస్
కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ హాజరై చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. రజాకారులను ఎదురించి ధైర్యంగా పోరాడిన వీర వనితగా, పోరాట యోధురాలిగా చాకలి ఐలమ్మ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. రైతాంగ హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.భూమిపై హక్కులు, సామాజిక న్యాయం, సమానత్వం కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం నేటి తరానికి ఆదర్శమని ఎస్పీ తెలిపారు. ఆమె ధైర్యసాహసాలు, పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో కామారెడ్డి డీఎస్పీ ఎస్. మధుసూదన్‌తో పాటు ఇతర పోలీస్ అధికారులు, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఐలమ్మ జయంతి వేడుకలు..

ప్రజాదివాస్



నస్రుల్లాబాద్ మండలంలోని మిర్జాపూర్ గ్రామంలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.. ఐలమ్మ చిత్రపటానికి గ్రామ ప్రజలు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు సబ్బిడి రమేష్ మాట్లాడుతూ దొరల పెత్తనాన్ని అణచివేసిన ధైర్యశాలి చాకలి ఐలమ్మ అని అన్నారు. కార్యక్రమంలో వార్డు మెంబర్ సబ్బిడి మొగులవ్వ, రమేష్, జంగిలి హన్మండ్లు, చాకలి మహేందర్, రాములు, చింటూ, బాబయ్య, రాజయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలు..



ప్రజాదివాస్

మెదక్ జిల్లా నిజాంపేట మండల పరిధిలోని చల్మేడ గ్రామంలో చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ బొమ్మేన మల్లేశం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం సర్పంచ్ మల్లేశం మాట్లాడుతూ.. అన్యాయానికి ఎదురు నిలిచి పోరాడిన గొప్ప యోధురాలు చాకలి ఐలమ్మ అని కొనియాడారు. సామాజిక న్యాయం కోసం ఆమె తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ధైర్యసాహసాలతో పోరాడారని అన్నారు. ఐలమ్మ పోరాట స్ఫూర్తిని నేటి తరాలు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ తుమ్మల రమేష్, రజక సంఘం సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి సమాజానికి ఆదర్శం..

**-జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

ప్రజాదివాస్



చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి సమాజానికి ఆదర్శమని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా కామారెడ్డి పట్టణంలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ ఎదురుగా ఉన్న ఆమె విగ్రహానికి కలెక్టర్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ చరిత్రలో సామాజిక న్యాయం, ఆత్మగౌరవం, హక్కుల సాధన కోసం ధైర్యంగా పోరాడిన వీరవనితగా చాకలి ఐలమ్మ చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ఆమె ప్రదర్శించిన ధైర్యసాహసాలు, నిబద్ధత, పోరాట పటిమ నేటి తరాలకు స్ఫూర్తిదాయకమన్నారు.సామాజిక అసమానతలు, దోపిడీ, అన్యాయాలకు వ్యతిరేకంగా ఐలమ్మ సాగించిన పోరాటం ప్రజాస్వామ్య విలువలు, సమానత్వ భావనను బలోపేతం చేసేలా ఉందన్నారు. ప్రతి వర్గానికి సమాన అవకాశాలు, హక్కులు, గౌరవం కల్పించడమే ఆమె ఆశయాలకు నిజమైన నివాళి అని తెలిపారు.చాకలి ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సామాజిక సమానత్వం, మహిళా సాధికారత, అణగారిన వర్గాల అభ్యున్నతి, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఆమె సేవలు, పోరాట స్ఫూర్తిని భావితరాలకు తెలియజేస్తూ ఆశయ సాధన దిశగా సమాజం ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, తహసీల్దార్ హిమబిందు, బీసీ సంక్షేమ అధికారి నర్సయ్య, గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఉప్పా ఉమారాణి శ్రీనివాస్, వైస్ చైర్మన్ గోదావరి స్వామి, బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు నాగరాజు, శివరాములు, కొత్తపల్లి మల్లయ్య, మహేశ్, రాజయ్య, శ్రీకాంత్, గణేష్, విఠల్, వినోద్, నాగభూషణం, టీఎన్‌జీఓస్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, కార్యదర్శి నాగరాజు, నరేష్, పవన్, స్వామి, సునీత, విజయశాంతి, శాంతయ్య, కృష్ణప్రసాద్, శ్రీకర్ తదితరులు పాల్గొని చాకలి ఐలమ్మకు ఘన నివాళు లర్పించారు.

# తూప్రాన్‌లో విజయవంతంగా 2కే వాక్-ఎ-థాన్

**- మున్సిపల్ కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు ఉత్సాహంగా సాగిన వాక్**

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్ఐ గంగరాజు**

**- ఆరోగ్యకరమైన సమాజం కోసం ప్రతి అడుగు కీలకం**

**- హృదయ ఆరోగ్యంపై ప్రజలకు అవగాహన కల్పించిన వైద్యులు యువత, విద్యార్థులు, ప్రజల భారీ భాగస్వామ్యం**

ప్రజాదివాస్

ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకొని గుండె ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలిపై చైతన్యం తీసుకురావాలనే లక్ష్యంతో తూప్రాన్‌లో శనివారం ఉదయం 2కే వాక్-ఎ-థాన్ కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు సాగిన ఈ వాక్‌లో ప్రజలు, యువత, విద్యార్థులు, ఆరోగ్యాభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తూప్రాన్ ఎస్ఐ గంగరాజు హాజరై వాక్‌ను లాంఛనంగా ప్రారంభించడంతో పాటు స్వయంగా పాల్గొని వాకింగ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి జీవన విధానంలో వయస్సుతో సంబంధం లేకుండా అనేక మంది గుండె సంబంధిత సమస్యలకు గురవుతున్నారని తెలిపారు. ముఖ్యంగా ఒత్తిడి, ఆహారపు అలవాట్లు, వ్యాయామం లేకపోవడం వంటి కారణాలు ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నాయని పేర్కొన్నారు.ఇటీవల విధి నిర్వహణలో భాగంగా తూప్రాన్‌కు వచ్చిన ఓ హెడ్ కానిస్టేబుల్ గుండెపోటుకు గురై మృతి చెందిన ఘటనను ఎస్ఐ గంగరాజు గుర్తుచేస్తూ, ఇలాంటి ఘటనలు ప్రతి ఒక్కరినీ అప్రమత్తం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరూ నిత్యం కొంత సమయం వ్యాయామం, వాకింగ్‌కు కేటాయించాలని సూచించారు.ప్రతిరోజూ వాకింగ్ ఆరోగ్యానికి ఎంతో మేలు సుష్మా హాస్పిటల్ వైద్యులు లయన్ డాక్టర్ ప్రదీప్ సింహ మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ తప్పనిసరిగా వాకింగ్ చేయడం అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. నిత్య వ్యాయామం శరీరాన్ని చురుకుగా ఉంచడమే కాకుండా గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో కూడా సహాయపడుతుందని తెలిపారు.మాజీ కౌన్సిలర్, బలగం మిత్రబృందం అధ్యక్షుడు మామిడి వెంకటేష్ మాట్లాడుతూ మెడిసిటీ హాస్పిటల్ సౌజన్యంతో తూప్రాన్‌లో ఇలాంటి ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం నిర్వహించే కార్యక్రమాలకు అందరూ సహకరించాలని కోరారు.ఆరోగ్యంపై అవగాహనతో పాటు ప్రజలను ఒక వేదికపైకి తీసుకువచ్చిన వాక్ సీనియర్ జర్నలిస్ట్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్ మాట్లాడుతూ ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు ప్రజలను ఒకే వేదికపైకి తీసుకురావాలనే ఉద్దేశంతో తూప్రాన్‌లో మేడీనోవా 2కే వాక్-ఎ-థాన్ నిర్వహించడం అభినందనీయమని అన్నారు."ప్రతి అడుగు ఆరోగ్యకరమైన రేపటి భవిష్యత్తు కోసం... బలమైన హృదయాలు -బలమైన సమాజం" అనే సందేశంతో మెడిసిటీ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రజల్లో ఆరోగ్య చైతన్యాన్ని పెంచిందని తెలిపారు.ప్రజలు, యువత, విద్యార్థులు, ఆరోగ్యాభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించి నిత్య జీవితంలో ఆరోగ్యకరమైన అలవాట్లను పాటించాలని సూచించారు.గుండె ఆరోగ్యంపై కీలక సూచనలు వాక్-ఎ-థాన్ సందర్భంగా వైద్యులు ప్రజలకు పలు ఆరోగ్య సూచనలు చేశారు. ప్రతిరోజూ శారీరకంగా చురుకుగా ఉండాలని, పండ్లు, కూరగాయలను ఆహారంలో ఎక్కువగా చేర్చుకోవాలని సూచించారు. రక్తపోటును క్రమం తప్పకుండా పరీక్షించుకోవాలని, అవసరమైనప్పుడు హార్ట్ హెల్త్ చెకప్ చేయించుకోవాలని తెలిపారు.ధూమపానం, పొగాకు వినియోగానికి దూరంగా ఉండాలని, ఛాతిలో నొప్పి, శ్వాస



తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. అధిక ఉప్పు, నూనెతో కూడిన ఆహారాన్ని తగ్గించాలని, హైబీపీ, బ్లడ్ షుగర్, కొలెస్ట్రాల్ వంటి సమస్యలను నిర్లక్ష్యం చేయవద్దని హెచ్చరించారు. మద్యపానానికి దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులకు సర్టిఫికెట్లు.. పాల్గొన్న వారికి అల్పాహారం 2కే వాక్-ఎ-థాన్‌లో పాల్గొన్న విద్యార్థులకు నిర్వాహకులు సర్టిఫికెట్లను అందజేశారు. వాక్‌లో పాల్గొన్న వారికి ఎనర్జీ డ్రింక్స్‌తో పాటు అల్పాహారం అందించారు. ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా గుండె ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ ప్రజలకు ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మెడిసిటీ హాస్పిటల్స్‌లో అందుబాటులో ఉన్న ఉచిత హార్ట్ హెల్త్ ప్యాకేజ్ వివరాలను నిర్వాహకులు వెల్లడించారు. వరల్డ్ హార్ట్ డే సందర్భంగా కార్డియాక్ హెల్త్ చెకప్ ప్యాకేజ్‌ను పొందేందుకు మెడిసిటీ హాస్పిటల్స్‌ను సందర్శించి సేవలను వినియోగించుకోవాలని సూచించారు.భారీగా పాల్గొన్న బలగం మిత్రబృందం సభ్యులు

ఈ కార్యక్రమంలో మెడిసిటీ హాస్పిటల్‌కు చెందిన కృష్ణ ప్రసాద్, శ్రీకాంత్, సాయి, నవీన్, శ్రవణ్, మహేష్, శ్రీకేంధర్ తోపాటు బలగం మిత్రబృందం సభ్యులు శ్రీనివాస్ చారి, రాజు చారి, మహేష్ చారి, కృష్ణ, లక్ష్మణ్, నేతి సాగర్ గుప్త, నగేష్, మచ్చ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యకరమైన జీవనశైలికి నడకే తొలి అడుగు అనే సందేశాన్ని చాటుతూ తూప్రాన్‌లో జరిగిన ఈ 2కే వాక్-ఎ-థాన్ ప్రజల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

# మేడ్చల్ జిల్లా కేంద్రంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**-స్థానిక యువత మహిళలు ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలి**

**-రజక సంఘాల ఉమ్మడి తెలుగు రాష్ట్రాల జేఏసీ చైర్మన్ పంజాగారి ఆంజనేయులు**

ప్రజాదివాస్

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడ్చల్ గ్రంథాలయం వద్ద తెలంగాణ రాష్ట్ర రజక సంఘాల జేఏసీ చైర్మన్ పంజా గారి ఆంజనేయులు ఆధ్వర్యంలో చిట్యాల ఐలమ్మ జయంతి సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి టెంకాయలు కొట్టి పుష్పాభిషేకం చేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రజక సంఘాల రాష్ట్ర జేఏసీ



నాయకులు మాట్లాడుతూ... ఐలమ్మ తాము బ్రతకడానికి ఒక జమీందారు పొలాన్ని కౌలుకు తీసుకొని విత్తు నారు నీరు కోసం చెమటోడ్చి పండించిన పంటను అప్పటి నిజాం సర్కారు భూమి శిస్తు పేరుతో దౌర్జన్యంతో ఎత్తుకెళ్లే సమయంలో ఎదురొడ్డి తాము పండించిన పంటను కాపాడుకోవడంలో సఫలమయ్యారని పేర్కొన్నారు. వీరనారి ఐలమ్మ జీవిత చరిత్రను రాబోయే తరాల వాళ్లు యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు.అలాగే రవీంద్ర భారతి లో జరిగిన ఇట్టి కార్యక్రమానికి ఎం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఐలమ్మ జయంతి వేడుకలు ఏర్పాటు చేయగా అట్టి కార్యక్రమానికి ఉమ్మడి తెలుగు రాష్ట్రాల బిసి ప్రభుత్వ సలహాదారులు వి హనుమంతరావు తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి టి అంజయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారని తెలిపారు.

34

# మనోహరాబాద్ పీహెచ్‌సీలో ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి

**- రికార్డులు, మందుల గదులను పరిశీలించిన జిల్లా వైద్యాధికారులు**

ప్రజాదివాస్



మెదక్ జిల్లా వైద్యాధికారి (ఐవీఎూ) డాక్టర్ గణేష్ వర్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ జైశ్రీ శనివారం మనోహరాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీలోని వివిధ రికార్డులను, మందుల గదులను, వైద్య సేవలకు సంబంధించిన నిర్వహణను పరిశీలించారు.అనంతరం జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ జైశ్రీ తూప్రాన్‌లోని తూప్రాన్ఏ, తూప్రాన్‌బి సబ్‌సెంటర్లు, అలాగే సీహెచ్‌సీ తూప్రాన్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా కేంద్రాల్లో ఇమ్యునైజేషన్ కార్యక్రమం అమలు, రికార్డుల నిర్వహణ, వ్యాక్సిన్ల నిల్వ, ప్రజలకు అందుతున్న సేవలను పరిశీలించారు.ఈ తనిఖీల సందర్భంగా పీహెచ్‌సీ మనోహరాబాద్ వైద్యులు డాక్టర్ జోష్ణాదేవి, డాక్టర్ సమత, సీహెచ్ఓ బాల నరసయ్య, శారద, హేమలత, కృష్ణ తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి సమాజానికి ఆదర్శం..

-జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

ప్రజాదివాస్

చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి సమాజానికి ఆదర్శమని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా కామారెడ్డి పట్టణంలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ ఎదురుగా ఉన్న ఆమె విగ్రహానికి కలెక్టర్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ చరిత్రలో సామాజిక న్యాయం, ఆత్మగౌరవం, హక్కుల సాధన కోసం ధైర్యంగా పోరాడిన వీరవనితగా చాకలి ఐలమ్మ చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ఆమె ప్రదర్శించిన ధైర్యసాహసాలు, నిబద్ధత, పోరాట పటిమ నేటి తరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. సామాజిక అసమానతలు, దోపిడీ, అన్యాయాలకు వ్యతిరేకంగా ఐలమ్మ సాగించిన పోరాటం ప్రజాస్వామ్య విలువలు, సమానత్వ భావనను బలోపేతం చేసేలా ఉందన్నారు. ప్రతి వర్గానికి సమాన అవకాశాలు, హక్కులు, గౌరవం కల్పించడమే ఆమె ఆశయాలకు నిజమైన నివాళి అని తెలిపారు. చాకలి ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సామాజిక సమానత్వం, మహిళా సాధికారత, అణగారిన వర్గాల అభ్యున్నతి, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఆమె సేవలు, పోరాట స్ఫూర్తిని భావితరాలకు తెలియజేస్తూ ఆశయ సాధన దిశగా సమాజం ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, తహసీల్దార్ హిమబిందు, బీసీ సంక్షేమ అధికారి నర్సయ్య, గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఉప్పు ఉమారాణి



శ్రీనివాస్, వైస్ చైర్మన్ గోదావరి స్వామి, బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు నాగరాజు, శివరాములు, కొత్తపల్లి మల్లయ్య, మహేశ్, రాజయ్య, శ్రీకాంత్, గణేష్, విఠల్, వినోద్, నాగభూషణం, టీఎన్‌జీఓస్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, కార్యదర్శి నాగరాజు, నరేష్, పవన్, స్వామి, సునీత, విజయశాంతి, శాంతయ్య, కృష్ణప్రసాద్, శ్రీకర్ తదితరులు పాల్గొని చాకలి ఐలమ్మకు ఘన నివాళులర్పించారు.

37

# భవిష్యత్‌లో బాలికలకు మార్షల్ ఆర్ట్స్ ఎంతో కీలకం: కేటీపీఎస్ ఏడీఈ పరంజ్యోతి

ప్రజాదివాస్



పాల్వంచ: డాటర్స్ డే సందర్భంగా కేటీపీఎస్ ఏడీఈ పరంజ్యోతి తన కుమార్తె జెస్సీకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. జెస్సీ మార్షల్ ఆర్ట్స్‌లో సాధిస్తున్న విజయాల పట్ల తల్లిగా ఎంతో గర్వంగా ఉందని పేర్కొన్నారు. ప్రస్తుత సమాజంలో బాలికలకు మార్షల్ ఆర్ట్స్ ఎంతో అవసరమని, భవిష్యత్‌లో వారి ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, స్వీయ రక్షణకు మార్షల్ ఆర్ట్స్ ఎంతో ఉపయోగపడుతుందని పరంజ్యోతి తెలిపారు. ప్రతి బాలిక కూడా చిన్న వయసు నుంచే మార్షల్ ఆర్ట్స్ వంటి శిక్షణ తీసుకోవడం ద్వారా ధైర్యంగా ముందుకు సాగవచ్చని అన్నారు. "జెస్సీ మా ప్రపంచంలోకి వెలుగు, ప్రేమ, సంతోషాన్ని తీసుకువస్తుంది. ఎంత వయసు వచ్చినా ఆమె ఎప్పటికీ మా చిన్నారి కూతురే. మార్షల్ ఆర్ట్స్‌లో నీ పట్టుదల, అంకితభావం నిన్ను మరెన్నో విజయాల వైపు నడిపించాలని కోరుకుంటున్నాను. నిన్ను నువ్వు నమ్ముకో" అని పరంజ్యోతి తన కుమార్తెకు సందేశం ఇచ్చారు.

# కొండముచ్చు దాడిలో ఎలక్ట్రీషన్‌కు గాయం

- నివారణ చర్యలకు ఇంకా ఎన్నాళ్లు?
- వరుస ఘటనలపై కల్లూరు ప్రజల్లో ఆందోళన

ప్రజాదివాస్

పట్టణంలో కొండముచ్చుల సంచారం ప్రజలను భయాందోళనకు గురిచేస్తోంది. తాజాగా కల్లూరు మెయిన్‌రోడ్డులో విద్యుత్ పనులు చేస్తున్న ఓ ఎలక్ట్రీషన్‌పై కొండముచ్చు అకస్మాత్తుగా దాడి చేయడంతో అతడి చేతికి తీవ్ర గాయాలయ్యాయి. ఊహించని విధంగా జరిగిన ఈ ఘటనతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో కొండముచ్చులు సంచరిస్తున్నప్పటికీ వాటి



నియంత్రణకు సంబంధిత అధికారులు, మున్సిపల్ పాలకవర్గం తగిన చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారులు, నివాస ప్రాంతాలు, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రదేశాల్లోనే కొండముచ్చులు సంచరిస్తుండటంతో ప్రజలు, ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు బయటకు రావాలంటే భయపడాల్సిన పరిస్థితి నెలకొందని అంటున్నారు. ఇప్పటికే పలువురు కొండముచ్చుల దాడులకు గురవుతున్నప్పటికీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపకపోవడంపై ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇంకెందరు గాయపడాలి? ఏదైనా ప్రాణనష్టం జరిగే వరకు అధికారులు స్పందించరా? అంటూ కల్లూరు పట్టణ ప్రజలు, మేధావులు, విద్యార్థులు చర్చించుకుంటున్నారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని మున్సిపల్ అధికారులు, అటవీశాఖ అధికారులు సమన్వయంతో కొండముచ్చుల నియంత్రణకు తక్షణ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. సమస్యను నిర్లక్ష్యం చేయకుండా శాశ్వత పరిష్కార మార్గాలను అన్వేషించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# అనారోగ్యకరంగా వినాయకపురం గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

ప్రజాదివాస్



(పీహెచ్ సి )మరియు మండల ప్రజా ఆరోగ్య విభాగం ( బి పి హెచ్ యు )ఇక్కడ మౌలిక వసతులు మరియు సరిగ్గా వైద్య సేవలు అందడం లేదు గిరిజన ప్రాంతం కావడం తో వైద్య సేవలు నోచుకొని గిరిజనులు మలేరియా, టైఫాయిడ్ తో సతమతం అవుతున్న ప్రజలు సరైన డ్రగ్స్ అందక తీవ్ర ఇబ్బంది పడుతూ డబ్బులు లేక బయట మందులు కొనలేక నరకయాతన అనుభవిస్తున్నారు,ఆసుపత్రి లో మందులు లేవు, టెస్ట్ లు బయట చేయించుకోండి అంటున్నారు, మందులు బయట కొనండి అంటున్నారు, సిబ్బంది కొరత, పట్టించుకొని ప్రభుత్వ యంత్రాంగం. పలుమార్లు డి ఎం హెచ్ ఓ కి కంప్లైంట్ చేసిన చూసి చూడని వైఖరి... తక్షణమే అధికారులు స్పందించి సరైన వసతులు సిబ్బంది నీ పెంచి మౌలిక సదుపాయాలు, త్రాగు నీరు కల్పించాలి అని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

# పర్యావరణాన్ని పరిరక్షించటం ప్రతి ఒక్కరి బాధ్యత:

ప్రజాదివాస్

శేర్లింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సెల్ఫీ వీడియో విత్ మట్టి గణేశా లక్కీ డ్రా కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర పీఏసీ చైర్మన్ అరికపూడి గాంధీ మరియు ఆల్విన్ కాలనీ తాజా మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మిరియాల రాఘవరావు ముఖ్య అతిదులుగా విచ్చేసి విజేతల ను డ్రాలో ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మట్టి వినాయకుని పూజించి పర్యావరణాన్ని రక్షించటం ప్రతి ఒక్కరి బాధ్యతని ఆయన ఆకాంక్షించారు. కెమికల్స్ తో తయారయ్యే విగ్రహాలను ప్రోత్సహించకూడదని ఆయన సూచించారు. కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మిరియాల ప్రీతం పర్యావరణాన్ని రక్షించే క్రమంలో మట్టి వినాయకులు పూజించే వారిని ప్రోత్సహించడానికి సెల్ఫీ వీడియో విత్ మట్టి వినాయకుని కార్యక్రమాన్ని చేపట్టటం ఎంతో సంతోషించదగిన విషయమని ఆయన తెలిపారు. ఈ లక్కీ డ్రా లో పాల్గొన్న వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. లక్కీ డ్రా లో ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను ప్రకటించడమే కాకుండా 10 ప్రోత్సాహ బహుమతులు కూడా డ్రాలో తీయడం జరిగింది. ప్రథమ బహుమతి 35000 శ్రీయాన్స్, ద్వితీయ బహుమతి 20000



రవిశంకర్, తృతీయ బహుమతి 15000 గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరావు ,కృష్ణ, జగన్నాథ రావు ,మూర్తి, రామాంజనేయులు, పరదేశి నాయుడు, చలం, నారాయణమూర్తి మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గురిజాల లో మొబైల్ ఐసీటీసీ వైద్య శిబిరం 80 మందికి హెచ్ఐవీ పరీక్షలు

ప్రజాదివాస్



ఉమ్మడి చెన్నారావుపేట మండలం గురిజాల గ్రామంలో మొబైల్ ఐసీటీసీ ఆధ్వర్యంలో డాక్టర్ సరోజ పర్యవేక్షణలో శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు వివిధ ఆరోగ్య సమస్యలు, వైరస్‌ల నివారణ, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. అనంతరం ప్రజలకు స్వచ్ఛందంగా హెచ్ఐవీ పరీక్షలు నిర్వహించగా సుమారు 80 మంది పరీక్షలు చేయించుకున్నారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పరీక్షలు చేయించుకోవడం పట్ల వైద్య సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సరోజ, మొబైల్ ఐసీటీసీ కౌన్సిలర్ కుమారస్వామి,లింక్ వర్కర్ మంజుల సుభాషిణి, స్టాఫ్ నర్సులు,ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించిన సిబ్బందికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# ముచ్చటగా మూడోసారి రెడ్ క్రాస్ ఛైర్మన్‌గా ప్రముఖ

ప్రజాదివాస్





హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీకి వరుసగా మూడోసారి ఛైర్మన్‌గా ఎన్నిక ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ జిల్లా శాఖ ఛైర్మన్‌గా డా. పెసరు విజయచందర్ రెడ్డి ముచ్చటగా మూడోసారి ఎన్నికయ్యారు. రెడ్ క్రాస్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా 19 మంది నామినేషన్లు దాఖలు చేయగా, నలుగురు తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడంతో మిగిలిన 15 మంది సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం నూతనంగా ఎన్నికైన మేనేజింగ్ కమిటీ సభ్యులు తమలోని పదవులను ఎన్నుకోగా, ఛైర్మన్‌గా డా. పెసరు విజయచందర్ రెడ్డి, వైస్ ఛైర్మన్‌గా పెద్ది వెంకట్ నారాయణ్ రెడ్డి, రాష్ట్ర పాలక మండలి సభ్యులుగా ఈ.వి. శ్రీనివాస్ రావు, కోశాధికారిగా బి. పాపి రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా డా. పెసరు విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ, తనపై విశ్వాసంతో వరుసగా మూడోసారి ఛైర్మన్‌గా బాధ్యతలు అప్పగించిన మేనేజింగ్ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. రెడ్ క్రాస్ ద్వారా కొనసాగుతున్న మానవతా సేవలను మరింత విస్తృతం చేసి, అవసరమైన ప్రతి ఒక్కరికీ సేవలు అందేలా నూతన పాలకవర్గంతో కలిసి కృషి చేస్తానని తెలిపారు. రక్తదాన శిబిరాలు, ఆరోగ్య సేవలు, విపత్తుల సమయంలో సహాయక చర్యలు, సామాజిక సేవా కార్యక్రమాలను మరింత బలోపేతం చేస్తామని డా. విజయచందర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజల సహకారంతో హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్‌ను మరింత సేవా దృక్పథంతో ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని అన్నారు.

# ఆర్మూర్ కోర్ట్ ప్రాంగణంలో స్పెషల్ లోక్ అదాలత్

ప్రజాదివాస్

ఈరోజు ఆర్మూర్ కోర్ట్ ప్రాంగణంలో శనివారం మండల్ లీగల్ సర్వీస్ ఛైర్పసన్,సీనియర్ సివిల్ జడ్జి పి.శ్రీదేవి ఆధ్వర్యంలో స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహించారు. ఇందులో 44 బ్యాంకు పిఎల్సి కేసులు పరిష్కరించారు. దానికి సంబందించిన అమౌంట్ 11,42,900 రూపాయలు రికవరీ ఐనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్యానెల్ న్యాయవాదులు,బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



